



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ






| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 49 | ది. 22-5-2026 | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 49 | Date : 22-5-2026 | Friday | Pages : 8 | Rs.1/- |


# ఈ ఏడాది సెప్టెంబర్ కల్లా ప్రాజెక్టుల గ్రౌండింగ్

- 2028 చివరినాటికి ప్రాజెక్టులు ప్రారంభించేలా కార్యాచరణ
- మంత్రుల కమిటీ, అధికారులకు లక్ష్యం నిర్దేశించిన సీఎం
- పెట్టుబడిదారులకు సింగిల్ పోర్టల్ ద్వారా సేవలు
- భూ కేటాయింపుల్లో పర్యాటక ప్రాజెక్టులకు మొదటి ప్రాధాన్యం
- గోవా ప్లస్‌గా సూర్యలంక బీచ్ - త్వరలో బాపట్ల మాస్టర్ ప్లాన్
- 23 నెలల్లో ఏపీకి 756 ప్రాజెక్టులు, రూ.21.64 లక్షల కోట్ల పెట్టుబడులు
- రాష్ట్ర యువతకు 21.20 లక్షలకు పైగా ఉద్యోగావకాశాలు
- ఎంఓయూలు, ఎస్ఐపీబీ ఆమోదం పొందిన ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు సమీక్ష





**అమరావతి,మే 21 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ఆమోదం పొందిన ప్రాజెక్టుల గ్రౌండింగ్ ఈ ఏడాది సెప్టెంబర్ కల్లా జరగాలని, డిసెంబర్ 2028 కల్లా ప్రారంభమయ్యేలా చూడాలని మంత్రుల కమిటీ, అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. రాష్ట్రం అనుసరిస్తున్న 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని ఆచరణలో చూపాలన్నారు. విశాఖ భాగస్వామ్య సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాలు, ఎస్ఐపీబీ ఆమోదించిన ప్రాజెక్టులపై మంత్రుల కమిటీతో క్యాంపు కార్యాలయంలో గురువారం ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంఓయూల స్థితిగతులు, ప్రాజెక్టుల పురోగతిపై ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ప్రజెంటేషన్ ఇచ్చారు. మంత్రుల కమిటీ తీసుకున్న చర్యలు, ప్రస్తుత కార్యాచరణ, భవిష్యత్ ప్రాజెక్టుల గురించి వివరించారు. ఈ 23 నెలల్లో రూ.21,64,258 కోట్ల విలువైన మొత్తం 756 ప్రాజెక్టులు రాష్ట్రానికి వచ్చాయని, వీటితో 21,20,567 ఉద్యోగాలు వస్తున్నట్టు తెలిపారు. ప్రైవేటు రంగంలో ఏవియేషన్ ప్రాజెక్టులను ఆకర్షించేలా చర్యలు చేపడతామని లోకేష్ చెప్పారు. పెట్టుబడుల సాధనలో దేశంలోనూ, ప్రైవేటు రంగంలోనూ ఏపీ పేరు మార్మోగుతోందని, ఎంఎస్ఎంఈల అనుమతులు, ఇతర వివరాలను త్వరలోనే వెబ్ సైట్ ద్వారా అందిస్తామని లోకేష్ తెలిపారు.

**21 ప్రధాన ఆలయాలతో టెంపుల్ టూరిజం సర్క్యూట్..** ప్రాజెక్టుల గ్రౌండింగ్, అనుమతుల వివరాలు, ఉద్యోగాల కల్పనపై సింగిల్ పోర్టల్‌లో డ్యాష్ బోర్డు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. భూ కేటాయింపుల్లో మొదటగా పర్యాటక ప్రాజెక్టులకు, తర్వాత ఐటీ కంపెనీలకు ప్రాధాన్యత కల్పించాలని సీఎం స్పష్టం చేశారు. టూరిజం, ఐటీ లాంటి ప్రాజెక్టులకు వినూత్నంగా మల్టీ పర్పస్ భవనాల నిర్మాణం చేపట్టే ఆలోచన చేయాలని సూచించారు. సూర్యలంక బీచ్ ఫ్రంట్ ను గోవా ప్లస్‌గా తీర్చిదిద్దేలా ప్రణాళికలు చేయాలని బాపట్ల బీచ్‌కు త్వరలో మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఏపీలోని 21 ప్రధాన ఆలయాలను కలుపుతూ టెంపుల్ టూరిజం ప్రాజెక్టు వేగంగా చేపట్టాలన్నారు. ఐటీ ప్రాజెక్టులు తమ కార్యకలాపాలు 18 నెలల్లో ప్రారంభించేలా చూడాలని స్పష్టం చేశారు. సెమీ కండక్టర్స్, ఎలక్ట్రానిక్స్ కాంపొనెంట్స్ తయారీ ప్రాజెక్టులను ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి సూచించారు.

**నౌకా నిర్మాణ రంగంలో విస్తృత అవకాశాలు ..** ట్రాన్స్‌మిషన్‌తో పాటు సోలార్ రూఫ్‌టాప్ ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఏపీ నిర్దేశించుకున్న 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యాన్ని వేగంగా చేరుకోవాలని సీఎం అన్నారు. అయితే ఇప్పటికే 99 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ విద్యుత్ ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉన్నాయని అధికారులు తెలిపారు. సర్క్యులర్ ఎకానమీని ప్రోత్సహించేలా వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు త్వరితగతిన ఏర్పాటయ్యేలా చూడాలని సీఎం అన్నారు. 2027 డిసెంబరు నాటికి 46 ఫుడ్ ప్రాసెసింగ్ ప్రాజెక్టులు ఉత్పత్తి ప్రారంభించేలా నిరంతరం పారిశ్రామికవేత్తలతో సంప్రదింపులు చేయాలని సీఎం సూచించారు. షిప్ బిల్డింగ్ సెంటర్ నిర్మాణం, పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేసేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని చెప్పారు. నౌకా నిర్మాణ రంగంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని స్పష్టం చేశారు. వైద్యారోగ్య రంగ ప్రాజెక్టులు రాష్ట్రంలో ఏర్పాటు కావాల్సి ఉందన్నారు. గడచిన 30 ఏళ్లుగా ఏపీలో భూసేకరణ గురించి వివాదాలు ఏర్పడలేదని...రైతులకు, పరిశ్రమలకు, ప్రభుత్వానికి ప్రయోజనం కలిగేలా భూ సేకరణ ఉంటే ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు.

**పర్యావరణ హితంగా ప్రాజెక్టులు..** 'రాష్ట్రంలో చేపట్టే ప్రాజెక్టుల్లో పర్యావరణ హిత టెక్నాలజీ వినియోగించాలని సీఎం సూచించారు. తీరప్రాంతాల్లో సముద్రంలోకి కాలుష్య కారకాలను విడిచిపెట్టకుండా చూడాలని అన్నారు. సూర్యలంక, నెల్లూరు మైపాడు వంటి బీచ్ ప్రాంతాల్లో పరిశుభ్రమైన పరిస్థితులు ఉండాలన్నారు.

## భగీరథ్‌ను అప్పగించలేదు.. పోలీసులే అరెస్ట్ చేశారు: సీఎం రేవంత్ రెడ్డి

- అప్పా జంక్షన్ తనిఖీల్లో బండి భగీరథ్ అరెస్ట్
- లొంగిపోయారనే ప్రచారాన్ని ఖండించిన రేవంత్
- పోలీసుల దర్యాప్తు సమాచారానికే ముఖ్యమంత్రి మద్దతు
- మైనర్ బాలిక అంశంపై రాజకీయాలను తప్పుబట్టిన సీఎం
- కేటీఆర్ తీరుపై తీవ్రస్థాయిలో ఆగ్రహం




**హైదరాబాద్,మే 21 (వార్తాప్రభ) :** పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న బండి భగీరథ్‌ను పోలీసులు చట్టప్రకారమే అరెస్ట్ చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా అప్పా జంక్షన్ వద్ద అతడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. తనకు పోలీసులు ఇచ్చిన సమాచారం ఇదేనని.. వారి మాటలనే తాను నమ్ముతానని పేర్కొన్నారు.

**అది సరెండర్ ఎలా అవుతుంది?..** బండి సంజయ్ తన కుమారుడిని పోలీసులకు అప్పగించారనే ప్రచారాన్ని ముఖ్యమంత్రి ఖండించారు. ఒకవేళ ఆయనే అప్పగించాలనుకుంటే పోలీసులను ఇంటికి పిలిచి అప్పగించాల్సిందని అభిప్రాయపడ్డారు. రోడ్డు మధ్యలో ఉన్న అప్పా జంక్షన్ వద్ద పోలీసులు పట్టుకుంటే అది సరెండర్ ఎలా అవుతుందని ప్రశ్నించారు. అప్పా జంక్షన్ ఏమైనా బండి సంజయ్ ఇల్లా? అని నిలదీశారు.

**బాలిక విషయంలో రాజకీయం వద్దు..** ఫిర్యాదు అందిన వెంటనే ప్రభుత్వం పద్ధతి ప్రకారం చర్యలు తీసుకుందని రేవంత్ రెడ్డి వివరించారు. ఈ సున్నితమైన కేసులో బీఆర్ఎస్ నాయకులు సిగ్గు తప్పి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. వారే విచారణ జరిపి, వాళ్లే తీర్పులు ఇచ్చుకుంటున్నారని ధ్వజమెత్తారు. పోక్సో కేసులో మైనర్ బాలిక వివరాలు వెల్లడిస్తే ఆ కుటుంబానికి ఎంతో ఇబ్బంది కలుగుతుందని, కేటీఆర్ రాజకీయాల కోసం ఒక బాలికను అడ్డుపెట్టుకోవడం సరికాదన్నారు.

# 48.1 డిగ్రీలు... పిడుగురాళ్లలో రాళ్లు పగిలే ఎండ!

- నిప్పుల కొలిమిలా ఏపీ
- పలు జిల్లాల్లో 47 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు



**విజయవాడ,మే 21 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్‌లో వేసవి తన ప్రతాపాన్ని తీవ్రస్థాయిలో చూపిస్తోంది. రాష్ట్రం అగ్నిగుండాన్ని తలపిస్తుండగా, పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. పిడుగురాళ్లలో నిన్న 47.6 డిగ్రీలుగా నమోదైన ఉష్ణోగ్రత, ఇవాళ మరింత పెరిగి 48.1 డిగ్రీలకు చేరింది. రాష్ట్రంలో ఇదే అత్యధిక ఉష్ణోగ్రత కావడం గమనార్హం. ఇక ఇతర ప్రాంతాల్లోనూ భానుడు భగభగమంటున్నాడు. బాపట్ల జిల్లా వేటపాలెం, కృష్ణా జిల్లా నందివాడలో 47.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఎన్టీఆర్ జిల్లా టి.గుడిపాడు, ప్రకాశం జిల్లా అద్దంకిలో 47.4 డిగ్రీలు, ఏలూరు జిల్లా అల్లిపల్లిలో 47.3 డిగ్రీలు, నెల్లూరు జిల్లా కావలిలో 46.4 డిగ్రీల చొప్పున గరిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా గురువారం నాడు 18 జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో 45 డిగ్రీలకు పైగా, 20 జిల్లాల్లోని సుమారు 200 మండలాల్లో 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ప్రజలకు కీలక సూచనలు చేసింది. వచ్చే సోమవారం వరకు రాష్ట్రంలో ఎండల తీవ్రత ఇదే విధంగా కొనసాగే అవకాశం ఉందని వెల్లడించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించింది.


**IN THE COURT OF THE HON'BLE VII ADDITIONAL CIVIL JUDGE (SENIOR DIVISION) COURT, VIJAYAWADA**

IA NO:1093/25 O.S.NO.324/2025

Between:

Korivi Vijaya Lakshmi & 2 Others ------------Petitioners/Plaintiffs

And

1) Kureti Suguna & 10 Others
2) Deepak Namburu ------------Respondents/Defendants

To.

1. Kureti Srinivasa Rao, S/o Late Kotaiah, aged about 60 years R/o H.No.56-15-22, Sri Ganapathi Sachidhananda Asramam Road, Vinayaka Temple, Patamata, Vijayawada **(Respondent.4)**
2. Kureti Adinarayana, S/o Late Kotaiah, aged about 55 years R/o H.No.1-26, Pedda Bazar, Near Ramalayam Steet, Kanchikacherla Village and Mandal, Krishna (NTR)District **(Respondent.5)**
3. Kureti Nagamani, W/o Late Venkata Ramana, aged about 42 years, Saidicpeta, Sanat Nagar, Kanuru, Krishna Dist **(Respondent.6)**
4. Jujjavarapu Vijaya Lakshmi W/o, Nageswara Rao, aged about 49 years R/o. LIG-73, Auto Nagar, Vijayawada. **(Respondent.7)**
5. Lanka Prasad, S/o Not known, aged about 50 years, R/o. 77-36-1/9, Police Station Road, Prakash Nagar, Vijayawada **(Respondent.9)**
6. Lanka Sai Divyasri, D/o Prasad, aged about 25 years R/o 77-36-1/9, Police Station Road, Prakash Nagar, Vijayawada. **(Respondent.10)**

పైన తెలిపిన దావాలో వాది మీపై Partition దావా దాఖలు చెయ్యగా ఆ దావా లో మీరు శ్రీ కోర్టు వారి నుండి ఎన్ని పర్యాయములు నోటీసు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ది.16-06-2026 తేదీ ఉదయం గంటలు 10.30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడర్ ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

**// శ్రీ కోర్టు వారి అనుమతితో //**

**వాయిదా తేదీ. 16-06-2026**

**CH.SRINIVASA RAO**
Advocate for Plaintiffs
Vijayawada
Cell No.9700521516

విజయవాడ
ది.19.05.2026



**IN THE COURT OF THE HON'BLE VII ADDITIONAL CIVIL JUDGE (SENIOR DIVISION) COURT, VIJAYAWADA**

O.S.NO.324/2025

Between:

Korivi Vijaya Lakshmi & 2 Others ------------Petitioners/Plaintiffs

And

1) Kureti Suguna & 10 Others
2) Deepak Namburu ------------Respondents/Defendants

To.

1. Kureti Srinivasa Rao, S/o Late Kotaiah, aged about 60 years R/o H.No.56-15-22, Sri Ganapathi Sachidhananda Asramam Road, Vinayaka Temple, Patamata, Vijayawada **(Def.4)**
2. Kureti Adinarayana, S/o Late Kotaiah, aged about 55 years R/o H.No.1-26, Pedda Bazar, Near Ramalayam Steet, Kanchikacherla Village and Mandal, Krishna (NTR)District **(Def.5)**
3. Kureti Nagamani, W/o Late Venkata Ramana, aged about 42 years, Saidicpeta, Sanat Nagar, Kanuru, Krishna Dist **(Def.6)**
4. Jujjavarapu Vijaya Lakshmi W/o, Nageswara Rao, aged about 49 years R/o. LIG-73, Auto Nagar, Vijayawada. **(Def.7)**
5. Lanka Prasad, S/o Not known, aged about 50 years, R/o. 77-36-1/9, Police Station Road, Prakash Nagar, Vijayawada **(Def.9)**
6. Lanka Sai Divyasri, D/o Prasad, aged about 25 years R/o 77-36-1/9, Police Station Road, Prakash Nagar, Vijayawada. **(Def.10)**

పైన తెలిపిన దావాలో వాది మీపై Partition దావా దాఖలు చెయ్యగా ఆ దావా లో మీరు శ్రీ కోర్టు వారి నుండి ఎన్ని పర్యాయములు దావా నమునులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ది.16-06-2026 తేదీ ఉదయం గంటలు 10.30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడర్ ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

**// శ్రీ కోర్టు వారి అనుమతితో //**

**వాయిదా తేదీ. 16-06-2026**

**CH.SRINIVASA RAO**
Advocate for Plaintiffs
Vijayawada
Cell No.9700521516

విజయవాడ
ది.19.05.2026


# 'మావిగన్'ను ప్రతిపాదించింది అందుకే: జగన్

- స్కాముల కోసమే చంద్రబాబు అమరావతి అంటున్నారన్న జగన్
- కేసీఆర్ రూ. 615 కోట్లతో అత్యాధునిక సచివాలయాన్ని కట్టారని ప్రశంస
- 'మావిగన్'కు రాష్ట్ర ప్రజలు మద్దతు పలికారని వ్యాఖ్య




**అమరావతి, మే 21 (వార్తాప్రభ) :** చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉండటం రాష్ట్ర ప్రజలు చేసుకున్న పెద్ద దురదృష్టమని వైసీపీ అధినేత జగన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు తీసుకుంటున్న నిర్ణయాల వల్ల భవిష్యత్తులో కూడా ఏపీకి రాజధాని లేకుండా పోయే ప్రమాదం ఉందంటూ ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తాము ప్రతిపాదించిన 'మావిగన్' పేరు ఎత్తితేనే చంద్రబాబుకు గుండె ఆగిపోయేలా ఉందని, భయంతో మంత్రులతో బూతులు మాట్లాడిస్తున్నారని జగన్ విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా... సున్నా నుంచి ప్రారంభించాల్సిన అమరావతి కంటే, ఇప్పటికే అన్ని సదుపాయాలు ఉన్న 'మావిగన్' ప్రాంతాన్ని ప్రత్యామ్నాయంగా చూపించామని జగన్ స్పష్టం చేశారు. ప్రజలు కూడా తమ ప్రతిపాదనకు మద్దతు పలికారని, ఆ వాస్తవాన్ని తట్టుకోలేకనే చంద్రబాబు తనపై, వైసీపీపై బురద జల్లుతున్నారని వైఎస్ జగన్ విమర్శించారు. అమరావతిలో కేవలం రోడ్లు, నీరు, డ్రైనేజీ వంటి ప్రాథమిక మౌలిక సదుపాయాలకే రూ. 2 లక్షల కోట్లు ఖర్చవుతుందని.. రాజధాని నిర్మాణం ఆచరణ సాధ్యం కాదని తెలిసినా చంద్రబాబు కేవలం స్కామ్‌ల కోసమే ముందుకు వెళుతున్నారని ఆరోపించారు. ఇప్పటికే అమరావతి పేరుతో రూ. 47,387 కోట్లు అప్పు చేశారని, ఖజానా నుంచి మరో రూ. 9,200 కోట్లు ఖర్చు చేస్తూ రాష్ట్ర ప్రజల వెన్ను విరుస్తున్నారని మండిపడ్డారు. అమరావతిలో ఇప్పటికే రూ. 1,200 కోట్లతో నిర్మించిన అసెంబ్లీ, హైకోర్టు, సెక్రటేరియట్ తాత్కాలిక భవనాలు ఉన్నప్పటికీ, మళ్లీ కొత్తగా కడతామనడం విచ్చలవిడి దోపిడీకి నిదర్శనమన్నారు. కొత్తగా నిర్మించ తలపెట్టిన 5 బిల్డింగ్‌ల అంచనాలను జగన్ ప్రశ్నించారు. ఈ ఐదు బిల్డింగుల డిజైన్లకే రూ. 401 కోట్లు తగలేశారని, మొత్తం నిర్మాణ ఖర్చు రూ. 10,665 కోట్లుగా చూపించారని లెక్కలు కట్టారు. "ప్రస్తుత అంచనాల ప్రకారం చదరపు అడుగుకు నిర్మాణ వ్యయం రూ. 20,427 అవుతోంది. దీనికి ఫర్నీచర్, ఇంటీరియర్ ఖర్చులు కూడా కలిపితే చదరపు అడుగుకు రూ. 30 వేలు దాటుతుంది. ఫైవ్‌స్టార్ హోటళ్ల నిర్మాణానికే చదరపు అడుగుకు రూ. 4,500 లోపు ఖర్చవుతుంటే, ఇక్కడ ఇంత భారీ ఖర్చు దేనికి?" అని జగన్ నిలదీశారు. పొరుగు రాష్ట్రమైన తెలంగాణలో కేసీఆర్ కేవలం రూ. 615 కోట్లతోనే అత్యంత ఆధునిక సచివాలయాన్ని నిర్మించారని, కానీ ఏపీలో మాత్రం కొత్త టెండర్ల పేరుతో పాత కాంట్రాక్టర్లకే పనులు ఇస్తూ ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు.

## స్త్రీ శక్తి థీమ్‌తో మహానాడు-2026

- 20 తీర్మానాలను చేపట్టాలని టీడీపీ పొలిట్ బ్యూరోలో నిర్ణయం
- పండుగలా మహానాడు నిర్వహించాలన్న టీడీపీ అధినేత

**అమరావతి,మే 21 (వార్తాప్రభ) :** మహానాడు-2026ను స్త్రీ శక్తి థీమ్‌తో నిర్వహించాలని టీడీపీ పొలిట్ బ్యూరో నిర్ణయించింది. 20 తీర్మానాలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. గురువారం పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు నేతృత్వంలో టీడీపీ పొలిట్ బ్యూరో సమావేశం వర్చువల్‌గా జరిగింది. ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా వర్చువల్‌గా జరిగిన ఈ పొలిట్ బ్యూరో భేటీలో సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి సీఎం చంద్రబాబు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ పాల్గొనగా... వేర్వేరు ప్రదేశాల నుంచి మిగిలిన పొలిట్ బ్యూరో సభ్యులు సమావేశానికి హాజరయ్యారు. సుమారు రెండున్నర గంటల పాటు జరిగిన సమావేశంలో మహానాడు నిర్వహణపై సుదీర్ఘంగా చర్చించారు. ఏయే తీర్మానాలు ప్రవేశపెట్టాలి... తీర్మానాల్లో సారాంశం ఏ విధంగా ఉండాలి.. వంటి అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక సూచనలు చేశారు. ఈ నెల 27, 28వ తేదీల్లో జరగనున్న మహానాడులో మొత్తంగా 20 తీర్మానాలను ప్రవేశపెట్టాలని పొలిట్ బ్యూరోలో నిర్ణయించారు. వీటిల్లో 10 ఏపీ, 4 తెలంగాణ, 1 అండమాన్ కు సంబంధించి తీర్మానాలు ఉన్నాయి. వీటితో పాటు మరో 4 ఉమ్మడి తీర్మానాలతో పాటు... అంతిమంగా కీలక రాజకీయ తీర్మానం చేపట్టాలని పొలిట్ బ్యూరో నిర్ణయిచింది. ఇక 2026 మహానాడును స్త్రీ శక్తి థీమ్ తో నిర్వహించాలని నిర్ణయించడంతో... దాన్ని ప్రతిఫలించేలా మహానాడు ఉండాలని.. అలాగే ప్రసంగాలు ఉండాలని సీఎం ఆదేశించారు. పార్టీ ఆవిర్భావం నుంచి మహిళలకు, మహిళా సాధికారతకు, వారికి హక్కులు కల్పించే విషయంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నారనే అంశాన్ని వివరించాలని ముఖ్యమంత్రి సూచించారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన ఏ పీ ఎం ఏ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీ రామ్





**తిరువూరు, మే 21 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ (ఏ పీ ఎం పి ఏ) కుటుంబ సభ్యుడు చి. మడిపల్లి రాంబాబు,చి.ల. సౌ. అలేఖ్య ల వివాహ శుభకార్యానికి ఏ. పీ.ఎం.పి.ఏ. రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ యాదవ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి,అభినందనలు తెలిపారు. గురువారం జి.కొత్తూరు గ్రామంలో జరిగిన రాంబాబు, అలేఖ్య ల వివాహ వేడుకలో ఏ.పి.ఎం.పి.ఏ.రాష్ట్ర సెక్రెటరీ పసుపులేటి చైతన్య, ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షుడు మరకాల గోపి మరియు రెడ్డి, తిరువూరు అధ్యక్షుడు నాగుల మీరా మరియు సీనియర్ జర్నలిస్ట్ లక్ష్మణ్ తదితరులు పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు.

# మండుటెండలకు ఎవ్వరూ బలి కావొద్దు!

● వైద్య ఉద్యోగుల సంఘ నేత జీ.వీ.వీ.ప్రసాద్



**విజయవాడ,మే 21 (వార్తాప్రభ) :** నిప్పుల కొలిమిలా మారిన రాష్ట్రంలో మండిపోతున్న ఎండలకు ఏ ఒక్కరూ బలి కావొద్దని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు జీ.వీ.వీ.ప్రసాద్ కోరారు. ఉదయం 11 నుంచి సాయంత్రం 4 వరకు అత్యవసరమైతే గానీ బయటకు రావద్దన్నారు. దాహం వేయక పోయినా ప్రతీ గంటకూ మజ్జిగ, మంచి నీరు, కొబ్బరినీళ్లు, ఓ.ఆర్.ఎస్ తాగాలని సూచించారు. తీవ్రమైన తలనొప్పి కళ్ళు తిరగడం, వాంతులు, విపరీతమైన నీరసం, స్పృహ తప్పడం, వడదెబ్బ వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే 108కు ఫోన్ చేయాలని లేదా దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని, అన్ని చోట్లా ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, మందులు సిద్ధంగా ఉన్నాయన్నారు. "మీ ఆరోగ్యమే మా బాధ్యత. ఎవ్వరూ ఎండకు బలి కావొద్దు" అని ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

# అగ్నిగుండంగా మండుతున్న ఉష్ణోగ్రతలు ఉన్న ఈ సమయంలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ సమంజసమా?



**విస్సన్నపేట,మే 21 (వార్తాప్రభ) :** మన రాష్ట్రంలో 50 డిగ్రీల దిశగా ఉష్ణోగ్రత ఉన్నదని పలు జిల్లాలలో రెడ్ అలర్ట్ జారీ కావడం అందరికీ తెలిసిందేనని ఈ సమయంలో ప్రభుత్వం ఎన్రోల్మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించటం విచారకరమని పద్మశాలి రాష్ట్ర ఉద్యోగ సంఘ అధ్యక్షులు పెండెం రామకృష్ణ తమ ఆవేదనను వ్యక్తం చేశారు. జూన్ నెలలో చేయవలసిన బడిబాట మే నెలకి షిఫ్ట్ చేయడం కరెక్ట్ కాదని ఉపాధ్యాయులను ఈ టైంలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ చేయమనటం ఎంతవరకు సమంజసమని వడదెబ్బకు గురైతే బాధ్యత ఎవరిదని వడగల్పుల సమయంలో ఉపాధ్యాయుల ప్రాణాలతో చెలగాటం ఆడటం అవసరమా అని ఆయన ప్రశ్నించారు. ఆరోగ్య సమస్యలను ఉపాధ్యాయులు ఇబ్బందులు పడతారని అధికారులకు ఈ ఎల్ ఎస్ లు ఉంటాయని అందుకని ఉపాధ్యాయులను ఎన్రోల్మెంట్ డ్రైవ్ చేయమనటం సరికాదని ఆయన చెప్పారు. ఈ విషయంలో ప్రభుత్వం మనసు మార్చుకోవాలని రామకృష్ణ విజ్ఞప్తి చేశారు.

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి



**తిరువూరు టౌన్,మే 21 (వార్తాప్రభ) :** దివంగత మాజీ ప్రధాని 35వ వర్ధంతి కార్యక్రమం.పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ నందు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాజీవ్ చిత్ర పటానికి పార్టీ నాయకులు పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ దేశానికి ప్రధానిగా రాజీవ్ చేసిన అనిర్వచనీయ సేవలను కొనియాడారు. ఆ మహా నేత స్ఫూర్తితో పార్టీ శ్రేణులు ముందుకు సాగాలనిపిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ,మండల,పట్టణ నాయకులు పాల్గొని రాజీవ్ గాంధీకు నివాళులు అర్పించారు.

# నేషనల్ యూత్ లీడర్ షిప్ అవార్డు గ్రహీత బీమ్లా కు హనుమాన్ జంక్షన్ లో అభినందన సభ



**హనుమాన్ జంక్షన్,మే 21 (వార్తాప్రభ) :** సమాజానికి గర్వకారణమైన శ్రీ భీమ్ల వినోద్ కుమార్ ని సత్కరించడం ఆనందంగా ఉందని లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్ ప్రెసిడెంట్,చక్రవర్తి పంచకర్ల అన్నారు. గురువారం హనుమాన్ జంక్షన్ లో బీమ్లా వినోద్ కుమార్ కు నేషనల్ యూత్ లీడర్ షిప్ అవార్డు వచ్చిన సందర్భంగా చక్రవర్తి ఆధ్వర్యంలో అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా చక్రవర్తి పంచకర్ల మాట్లాడుతూ కృషి, పట్టుదల,క్రమశిక్షణ,సేవా భావం యువతకు ప్రేరణగా నిలిచాయనిఅన్నారు . సమాజ అభివృద్ధి కోసం బీమ్లా చేసిన నిరంతర ప్రయత్నాలు అనేక మందిని ఉత్తేజపరిచాయని ఆయనకు వచ్చిన ఈ అవార్డు ఆయన నిరంతర సాధనకు గుర్తింపు మాత్రమే కాదని ఆయన సేవా స్ఫూర్తికి సత్కారం. లయన్స్ క్లబ్ హనుమాన్ జంక్షన్ తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.ఈ గౌరవం మరెన్నో విజయాలకు నాంది కావాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ నాయకులు నండూరి సత్య వెంకటేశ్వర శర్మ, అక్కినేని రాఘవేంద్రరావు ,మత్తి సాంబశివరావు, మాకినేని శ్రీనివాసరావు, అక్కినేని ఫణి, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఆయన వేసే ప్రతి అడుగు అభివృద్ధి వైపే ఎమ్మెల్యే కొలకపూడి



**తిరువూరు,మే 21 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు దశాబ్ద కాలంగా అభివృద్ధికి నోచుకోని తిరువూరు నియోజకవర్గం నుండి ఎంతోమంది ఎమ్మెల్యేలుగా గెలిచి పదవులనుభవించారు అరాకొరావృద్ధికి చేసి పదవీకాలం పూర్తి చేసి పూర్తిగా అభివృద్ధి బాటలో నడిపించలేకపోయారు గత వైసిపి పాలనలో ఐదు సంవత్సరాలు రహదారులను నిర్లక్ష్యం చేసింది వెనుకబడిన ప్రాంతమైన తిరువూరు తెలంగాణ రాష్ట్ర బోర్డర్ ఉంది అభివృద్ధి ఆమడ దూరం గ్రామీణ ప్రాంతాలకు వెళ్లాలంటే గ్రామాల ప్రజలు రోడ్లు నిర్మాణం లేక దశాబ్దాల కాలంగా నరకయాతన అనుభవించారు ఎమర్జెన్సీ సర్వీస్ అయిన 108 అంబులెన్సులు వెళ్లి గ్రామాలలో ఎవరికైనా ఆరోగ్యం బాగాలేక అత్యవసర వైద్యం కోసం అంబులెన్స్ తీసుకొని రావాలి అంటే మోకాళ్ళ లోతు గోతుల్లో అర్ధరాత్రి వేళలో రావాల్సి వచ్చే పరిస్థితి మార్గమధ్యంలో గర్భిణీ స్త్రీలు ఇబ్బంది పడేవారు గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలంలో రోడ్లు నిర్మాణం జరుగుతాయి అని చెప్పి కాలయాపన చేసిన గత పాలకులు 2024 లో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా కొలకపూడి శ్రీనివాసరావు ఎమ్మెల్యేగా గెలిచి చరిత్ర సృష్టించారు 20 సంవత్సరాలు ఈ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలవకపోవడంతో పార్టీ శ్రేణుల్లో ఆనందం ఎమ్మెల్యేగా గెలిచిన నాటనుండి కొలికపూడి శ్రీనివాసరావు నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని అనేకసార్లు కలిసి నియోజకవర్గ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి అభివృద్ధికి నిధులు మంజూరు చేయించి దశాబ్దల కాలంగా రోడ్లు లేకుండా ఇబ్బంది పడుతున్న ప్రజల స్వప్నానికి శ్రీకారం చుట్టి రోడ్లకు స్వయంగా శంకుస్థాపనలు చేసి కోకిలంపాడు కొమ్మిరెడ్డిపల్లి అక్కపాలెం రోడ్లు వేయించి దశాబ్దాల కాలంలో ఇబ్బందులు పడుతున్న ప్రజల కష్టాలను తీర్చిన ఎమ్మెల్యే కొలికిపూడి సొంత పార్టీలోనే ఎంతోమంది ఆయన విమర్శించిన అభివృద్ధికి ఆటంకం కలిగించిన అవేమీ పట్టించుకోకుండా నియోజకవర్గ అభివృద్ధి ప్రజల సంక్షేమమే తన ఏజెండాగా చేసుకొని ముందుకు వెళుతున్న ఎమ్మెల్యే కొలికేపూడి పేదరికంలో ఉన్నత విద్యను చదవలేని విద్యార్థులను గుర్తించి వారికి ఆర్థిక సహాయం అందిస్తూ విద్యావంతులను తయారు చేస్తున్నారు ఉన్నత విద్య అవకాశాలను కల్పిస్తున్నారు ఈ ప్రాంత ప్రజల గుండెల్లో ఆయన చెరగని తరగని చెదరని సుస్థిర స్థానం సంపాదించిన ఎమ్మెల్యే

# నిత్యం నెత్తురోడుతున్న తిరువూరు రహదారులు

● ఇంకెన్ని ప్రాణాలు బలి తీసుకుంటారు? ● తిరువూరు కోకిలంపాడు క్రాస్ రోడ్డు మరియు బొమ్మరిల్లు రెస్టారెంట్ మధ్య రహదారిపై ఘోర ప్రమాదం. ● లారీ ఢీకొని యువకుడికి తీవ్ర గాయాలు.. పరిస్థితి విషమం ● ఆక్రమణల తొలగింపులో నేషనల్ హైవే, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం ● ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఆందోళన చేసినా కదలని యంత్రాంగం!




**ఎన్టీఆర్ జిల్లా (తిరువూరు నియోజకవర్గం),మే 21 (వార్తాప్రభ) :** తిరువూరు నియోజకవర్గ పరిధిలో జాతీయ రహదారి మృత్యుదారిగా మారుతోంది. నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు అమాయకుల ప్రాణాలను గాల్లో కలుపుతుంటే, అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. తాజాగా తిరువూరు కోకిలంపాడు క్రాస్ రోడ్డు బొమ్మరిల్లు రెస్టారెంట్ మధ్య సమీపంలో జాతీయ రహదారిపై మరో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా దూసుకొచ్చిన ఒక లారీ, బైకును బలంగా ఢీకొట్టింది. ఈ భీకర ప్రమాదంలో బొల్లెపోగు శ్యాము అనే యువకుడికి శరీర భాగాలపై తీవ్ర గాయాలయ్యాయి. రక్తపు మడుగులో పడి ఉన్న యువకుడిని గమనించిన స్థానికులు, వెంటనే చికిత్స నిమిత్తం తిరువూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆ యువకుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

**ఆక్రమణల తొలగింపు ఎప్పుడు? అధికారుల మీనమేషాలు ఎందుకు?** ఈ ప్రమాదాల వెనుక జాతీయ రహదారిని ఇరుకుగా మార్చేస్తున్న అక్రమ ఆక్రమణలే ప్రధాన కారణమని స్థానికులు మండిపడుతున్నారు. నెలలు గడుస్తున్నా రోడ్డు పక్కన ఉన్న ఆక్రమణలను తొలగించడంలో అధికారులు ఘోరంగా విఫలమయ్యారు. గతంలో తిరువూరు పరిసర ప్రాంతాల్లో నేషనల్ హైవే అథారిటీ (NHAI) అధికారులు, మున్సిపల్ సిబ్బంది భారీ హడావుడి చేశారు. రోడ్లపై కొలతలు వేస్తూ, ఆక్రమణదారులకు నోటీసులు ఇస్తున్నామంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. కానీ, ఆ హడావుడి కేవలం కాగితాలకే పరిమితమైంది తప్ప, క్షేత్రస్థాయిలో ఒక్క అక్రమ కట్టడాన్ని కూడా తొలగించిన దాఖలాలు లేవు. అధికారుల ఈ ఉదాసీనత వల్లే వాహనదారులు నిత్యం ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తోంది.

**ఎమ్మెల్యే రోడ్డెక్కినా కదలని యంత్రాంగం!..** "ప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి, వెంటనే జాతీయ రహదారి సమస్యలను పరిష్కరించండి" అంటూ గౌరవ శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు స్వయంగా రోడ్డెక్కి నిరసన తెలిపారు. ప్రజల పక్షాన నిలబడి యంత్రాంగాన్ని మొరపెట్టుకున్నారు. ఒక ప్రజాప్రతినిధి స్వయంగా ఆందోళన వ్యక్తం చేసినా, మున్సిపల్ మరియు నేషనల్ హైవే అధికారులు ఇంకా మీనమేషాలు లెక్కగట్టడం వెనుక అసలు అంతర్యమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కొందరు స్వార్థపరుల ప్రయోజనాల కోసం, అమాయక ప్రజల ప్రాణాలను బలిపెడతారా? అంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజల సూటి ప్రశ్న: ఇంకెన్ని శవాలు చూడాలి?** నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్న నేషనల్ హైవే అథారిటీ వారు, ఇప్పటికైనా నిద్ర మత్తు వీడాలి. తిరువూరు నియోజకవర్గంలో రోడ్డు ప్రమాదాలకు చెక్ పెట్టాలంటే తక్షణమే ఆక్రమణలను యుద్ధప్రాతిపదికన తొలగించాల్సిందే. ఇంకెన్ని ప్రాణాలు బలితీసుకున్నాక అధికారులకు కనువిప్పు కలుగుతుంది? ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, ఈ మృత్యు రహదారికి శాశ్వత పరిష్కారం చూపాలని తిరువూరు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# 22 న కాకినాడ దంటు కళాక్షేత్రంలో సంఘం శరణం గచ్ఛామి

● అంబేద్కర్ జీవితం పై నాటక ప్రదర్శన ● ఫ్లెక్సీ ఆవిష్కరించిన ప్రజా సంఘాల నేతలు



**కాకినాడ,మే 21 (వార్తాప్రభ) :** ఈనెల 22వ తేదీ సాయంత్రం 6 గంటలకు కాకినాడ దంటు కళాక్షేత్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాద్ అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారిచే రూపొందించబడిన నృత్య రూప నాటకం "సంఘం శరణం గచ్ఛామి" ప్రదర్శన జరుగుతుందని అంబేద్కర్ ఉద్యమ సీనియర్ నాయకులు అయితాత్తుల రామేశ్వరరావు, యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి జి. ప్రభాకర్ వర్మ తెలిపారు. గురువారం ఉదయం దంటు కళాక్షేత్రం వద్ద నాటకాన్ని జయప్రదం చేయాలని కోరుతూ ప్రజాసంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామేశ్వరరావు, ప్రభాకర వర్మ మాట్లాడుతూ హైదరాబాద్ అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారు, పలువురు అంబేద్కరీయుల సలహా, సూచనలతో ఈ నాటకాన్ని రూపొందించడం జరిగిందన్నారు. గత 10 సంవత్సరాలుగా 700 పైగా ప్రదర్శనలు ఇచ్చారని తెలిపారు. అంబేద్కర్ అందరివాడని ఈ నాటకం సందేశం ఇస్తుందన్నారు. కావున నగర ప్రజలు ఈ నాటకం ప్రదర్శన తిలకించేందుకు అందరూ ఆహ్వానితులే అని పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం 6 గం కు కాకినాడ మున్సిపల్ ఆఫీస్ వెనుక ఉన్న దంటు కళాక్షేత్రం లో నాటక ప్రదర్శన ప్రారంభం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కెఎంఎంఆర్ ప్రసాద్, జిఎస్ వర్మ, సిఐటియు నాయకులు చంద్రమళ్ళ పద్మ, పలివెల వీరబాబు, మలక వెంకటరమణ, మేడి శెట్టి వెంకటరమణ, నాగాబత్తుల సూర్యనారాయణ, యంగ్ మెన్స్ హ్యాపీ క్లబ్ సభ్యులు సత్యనారాయణ, రఘు తదితరులు పాల్గొన్నారు.

# మే 25 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

● జిల్లాలో 43 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు. ● పరీక్షలను పటిష్ట ఏర్పాట్లతో సమర్ధవంతంగా నిర్వహించాలి. ● జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి



**ఏలూరు,మే 21 (వార్తాప్రభ) :** ఈ నెల 25 వతేదీ నుంచి ప్రారంభం కానున్న ఎస్ఎస్ సి మరియు ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆదేశించారు. ఎస్ఎస్ సి, ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహణపై గురువారం సంబంధిత జిల్లా అధికారులతో జిల్లా కలెక్టరు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 43 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో పదవ తరగతి పరీక్షలకు 30 పరీక్ష కేంద్రాలు, ఎస్ ఏస్ సి పరీక్షలకు 11, ఇంటర్మీడియట్ కు 02 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పదవ తరగతి పరీక్షలకు 5,226 మంది, ఎస్-ఎస్ సి ( పరీక్షలకు 479 మంది, ఇంటర్మీడియట్ కు 364 మంది పరీక్షలకు హాజరు అవుతున్నారని పేర్కొన్నారు. మే 25వ తేదీ నుంచి జూన్ 4 వరకు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటలు వరకు పరీక్షలు జరుగుతాని తెలిపారు. పరీక్ష గదుల్లోకి ఇన్విజిలేటర్లు, సిబ్బంది, విద్యార్థులు ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకు రాకూడదన్నారు. విద్యార్థులు అరగంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. పరీక్షలు నిర్వహణకు 21 స్టోరేజీ పాయింట్లను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఈ పరీక్షలు నిర్వహణకు 40 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 40 మంది డిపార్ట్మెంటల్ అధికారులను, 7 ఫ్లైయింగు స్క్వాడ్లను, 5 గురు రూటు ఆఫీసర్లను,5 గురు సహాయ రూటు ఆఫీసర్లను, 260 మంది ఇన్విజిలేటర్లను నియమించడం జరిగిందని అన్నారు. ఆయా మండలాల్లోని పరీక్షా కేంద్రాలు పరిధిలో సెక్షన్ 144 అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత తహాశీల్దార్లను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో జిరాక్స్ కేంద్రాలను, ఇంటర్ నెట్ సెంటర్లను మూసివేసేలా సంబంధిత తహాశీల్దార్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్ష సమయంలో ఎటువంటి విద్యుత్తు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్తు శాఖ ఎస్ఇని జిల్లా కలెక్టరు ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్లను, అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిని జిల్లా కలెక్టరు ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో అవసరమైన ఫర్నిచరు, చల్లటి త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించేందుకు ఏలూరు, నూజివీడు, జంగారెడ్డిగూడెం, చింతలపూడి మున్సిపల్ కమీషనర్లు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షా సమయానికి అనుగుణంగా గ్రామీణ విద్యార్థులు సంబంధిత పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరేలా బస్సు సర్వీసులు సమయాన్ని రీషెడ్యూల్ చెయ్యాలని ఏపీఎస్ ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా విద్యాశాఖ అధికారి యం.వెంకటలక్ష్మమ్మ, పరీక్షలు నిర్వహణ సహాయ కమీషనరు ఆర్.ఆశ, సంబంధిత వివిధ శాఖలు అధికారులు వారి వారి కార్యాలయంలో నుండి హాజరైనారు.

# కానుమోలు గ్రంథాలయము నందు వేసవి శిక్షణ తరగతుల



**హనుమాన్ జంక్షన్,మే 21 (వార్తాప్రభ) :** వేసవి శిక్షణ తరగతుల నిర్వహణలో భాగంగా కానుమోలు గ్రంథాలయము నందు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నాజ్మున్ చే గ్రంధాలయ పాఠకులకు, చిన్నారులకు రాష్ట్రంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో పలు ప్రాంతాల్లో వడ గాల్పులు నమోదు అవుతున్న నేపధ్యంలో ప్రజలు అత్యంత అప్రపతంగా ఉండాలని, తరచూ నీళ్ళు తాగడం, తేలికపాటిఆహారం తీసుకోవడం మధ్యాహ్నం 11 గంటల నుండి నాలుగు గంటల వరకు గృహంలో ఉండటం పిల్లలు, వృద్ధులపై ప్రత్యేక శ్రద్ధ చూపడం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఓ ఆర్ ఎస్ మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాలకులు షేక్ రహీం, సుంకర సాంబశివ రాయల్, రెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి అండగా నిలిచిన వైఎన్ఆర్ చారిటీస్





**హనుమాన్ జంక్షన్,మే 21 (వార్తాప్రభ) :** ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన వై ఎన్ ఆర్ చారిటీస్ చైర్మన్ యలమంచిలి జయప్రకాష్ ఆర్థిక కష్టాల్లో ఉన్న సదరు కుటుంబానికి స్వయం ఉపాధి మార్గాన్ని చూపించి మానవత్వం చాటుకున్న వైఎన్ఆర్ చారిటీ సంస్థ. గన్నవరం నియోజకవర్గంలో, బాపులపాడు మండలం బాపులపాడు గ్రామంలోని కృత్తివెంటి ఉదయ భాస్కర్ అనారోగ్య కారణం చేత ఉపాధి కోల్పోవడం జరిగింది. వారి జీవనోపాధి నిమిత్తం ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. తమకు జీవన ఉపాధి కల్పించాలని స్థానిక సమాజ సేవకులు కొల్లి బుజ్జి ను ఆశ్రయించగా తక్షణమే స్పందించిన వై ఎన్ ఆర్ చారిటీస్ చైర్మన్ యలమంచిలి జయప్రకాష్ ద్వారా లబ్ధిదారుని జీవనోపాధి నిమత్తం పచారి సరుకులు అమ్ముకోవడానికి బడ్డీ కోట్టును అందజేయడం జరిగింది. ముఖ్య అతిథులుగా పాల్గొన్న వైఎస్ఆర్సి మూర్తి, కొల్లి బుజ్జి రెబ్బన్ కట్ చేసి, లబ్ధిదారునికి శుభాకాంక్షలు తెలిపారు. కష్టకాలంలో తమను ఆర్థికంగా ఆదుకుని, అండగా నిలిచిన వై ఎన్ ఆర్ చార్జెస్ సంస్థకు మరియు కొల్లి బుజ్జి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారుడు. ఈ కార్యక్రమంలో వై ఎన్ ఆర్ చారిటీస్ సభ్యులు వైయస్సార్సీ మూర్తి, కొల్లి బుజ్జి, వీరమాచినేని నాగయ్య, మేడేపూడి రామ్మోహన్ రావు, వీరమాచినేని రాంబాబు, తదితర స్థానిక గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# శివ ఐక్యం చెందిన మున్నలూరికి నివాళులర్పించిన టిడిపి పెద్దలు



**విస్సన్నపేట,మే 21 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో బంగారు తాకట్టు వ్యాపారంలో అపార అనుభవం కలిగిన టిడిపి అభిమాని మున్నలూరి రామారావు శివ ఐక్యం చెందటంతో ఆయన పార్టీవ దేహాన్ని టిడిపి పెద్దలు తిరువూరు ఏఎంసీ వైస్ చైర్మన్ వైభవ్ జ్యుయలరీ అధినేత కుక్కడపు వెంకట నాగేశ్వరరావు, నందమూరి వాసుదేవరావు, సహకార సంఘ అధ్యక్షులు కంభంపాటి బద్రీనాథ్ తదితరులు నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.



కృష్ణా జిల్లా,, పెనుగంచిప్రోలు లో రాధా కృష్ణా ఫంక్షన్ హాల్ జరిగిన ప్రముఖ బిల్డర్ లోయ శివ ప్రసాద్, స్వాతి దంపతుల కుమారుడు వెంకట శివ సాయి గోపీ కృష్ణ చైతన్య (కన్నయ్య) పంచాల కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించిన అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్, విశ్రాంత డిప్యూటీ ఇంజినీర్ డొక్కు సుబ్బారావు యాదవ్, వ్యాపారవేత్త నెరుసు హరి కృష్ణ యాదవ్, యాదవ ప్రముఖులు ముప్పసాని శ్రీనివాసరావు యాదవ్, గుండెబోయిన శ్రీరామ్ యాదవ్ , గుండెబోయిన రాజు యాదవ్ తదితరులు...

–విజయవాడ,మే 21 (వార్తాప్రభ) :

# యూరియా అన్‌లోడింగ్ ప్రక్రియపై డీసీపీ ఆరా!!

- లారీ అసోసియేషన్, అధికారులతో కీలక చర్చలు
- యూరియా సరఫరాలో ఆటంకాలు ఉండకూడదు
- హమాలీల కోసం ప్రత్యేక చలివేంద్రం ప్రారంభం




**పెద్దపల్లి: మే 21 (వార్తాప్రభ ప్రతినిధి)** పెద్దపల్లి రైల్వే స్టేషన్‌లో యూరియా బస్తాల అన్‌లోడింగ్ ప్రక్రియను, ధాన్యం రవాణా సరళిని పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రస్తుతం వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం రవాణాతో పాటు యూరియా రవాణాకు లారీల కొరత ఏర్పడుతుండటంతో, దీనిపై ఆయన రెవెన్యూ, వ్యవసాయ శాఖాధికారులు, వివిధ జిల్లాల లారీ అసోసియేషన్ ప్రతినిధులతో ప్రత్యేకంగా సమీక్షించారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ధాన్యం రవాణాతో పాటు యూరియా సరఫరాలో ఎటువంటి ఆటంకాలు కలగకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. హమాలీల సమస్యలను అడిగి తెలుసుకున్న డీసీపీ, వారు ఎండలో పడుతున్న కష్టాన్ని గుర్తించి పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. శాఖల మధ్య సమన్వయంతో రైతులకు మేలు జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా లారీ అసోసియేషన్ ప్రతినిధులు సైతం రవాణా సమస్యల పరిష్కారానికి తమ పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. డీసీపీ ఆదేశాలతో అధికారులు తక్షణమే కార్యాచరణను సిద్ధం చేసి, యూరియా బస్తాల రవాణా వేగవంతం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలను పర్యవేక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై నరేష్, వివిధ శాఖల అధికారులు, హమాలీలు పాల్గొన్నారు.

## బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎర్రగుడ్ల ప్రభాకర్ యాదవ్



**శేరిలింగంపల్లి,మే 21 (వార్తాప్రభ):** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఎర్రగుడ్ల ప్రభాకర్ యాదవ్‌ను నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎర్రగుడ్ల ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా బీసీలకు అన్ని రంగాలలో ప్రాధాన్యత కల్పించిన ప్రభుత్వం బీజేపీదేనని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో బీసీల సంక్షేమం, అభ్యున్నతి కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు నిజమైన న్యాయం బీజేపీ ఆధ్వర్యంలోనే జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హాఫీజ్‌పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కైతాపురం జితేందర్, మాజీ కౌన్సిలర్ రమణయ్య, డివిజన్ ఉపాధ్యక్షుడు మారెళ్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి జగన్ గౌడ్, బీజేపీ నాయకుడు మనీష్ తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం



**శేరిలింగంపల్లి,మే 21 (వార్తాప్రభ)** :శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని వెంకుంట చందానగర్ ఎంపీహెచ్ఎస్ ఉర్దూ పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసి పై చదువుల కోసం ముందుకు సాగుతున్న పేద విద్యార్థులకు మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మిరియాల ప్రీతమ్ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ, "చదువే నిజమైన ఆస్తి. విద్యార్థుల ప్రగతే మా లక్ష్యం. మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ ఎల్లప్పుడూ విద్యార్థులకు అండగా నిలుస్తుంది" అని తెలిపారు. అనంతరం పాఠశాల హెచ్.ఎం ఫిర్దోస్ బేగం మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు కోసం మిరియాల ప్రీతమ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. పేద విద్యార్థులకు అండగా నిలుస్తూ ప్రోత్సాహం అందించడం గొప్ప విషయమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెందరికో ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సానుభూతిపరులు మహమ్మద్ గౌస్, మల్లెల జయ, పుట్టల శాంత, మీసాల కవిత, సంగీత, నాజియా బేగం, తన్వీర్ బేగం పాల్గొన్నారు. అలాగే పాఠశాల ఉపాధ్యాయులు ఫిర్దోస్ బేగం (హెచ్.ఎం -- ఉర్దూ మీడియం), మహ్మద్ ఫైసల్ పాషా, షహానా బేగం, మస్రత్ టీచర్, నిఖత్ ఫాతిమా, మహ్మద్ అహ్మద్ (డిప్యుటేషన్ -- సిద్ధిక్ నగర్ పాఠశాల), లక్ష్మణ్ నాయక్ (టి.ఎం హెచ్.ఎం) తదితరులు పాల్గొన్నారు.



మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన జవహర్ నగర్ మాజీ మేయర్ శాంతి కోటేశ్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, సదానందం, బల్లి శ్రీనివాస్, గజ్వేల్ శంకర్, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.
**జవహర్ నగర్, మే 21:(వార్తా ప్రభ)**

# సీఎం సాబ్.. జరా దేకో!!

- అక్రెడిటేషన్ల 'ఆంక్షల' బేడీలు..
- జర్నలిస్టుల ఆవేదన పట్టించుకునేదెవరు?
- కోట్లాది మందికి సంక్షేమం
- సమాజ వారధులపై మాత్రం ఆంక్షలా?
- లక్ష కార్డులు ఇస్తే ఖజానా ఖాళీ అవుతుందా? జర్నలిస్టుల సూటి ప్రశ్న
- జీవో సవరించాల్సిందే
- క్షేత్రస్థాయి విలేకరుల నిరసన గళం







**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 21 (వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య నిరంతరం వారధిగా ఉంటూ.. ప్రజా సమస్యలను పాలకుల దృష్టికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే 'సమరయోధులు' వారు. ఎండనక, వాననక నిరంతరం క్షేత్రస్థాయిలో శ్రమిస్తూ వార్తా సేకరణే శ్వాసగా బతికే వర్కింగ్ జర్నలిస్టులు ఇప్పుడు తమ ఆత్మగౌరవం కోసం, హక్కుల కోసం రోడ్డెక్కాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రవ్యాప్తంగా అక్రెడిటేషన్ కార్డుల జారీ చుట్టూ తిరుగుతున్న 'గోల' ఇప్పుడు మీడియా వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది.

**కోట్ల మందికి సంక్షేమం.. జర్నలిస్టులకు మాత్రం ఆంక్షలా?** రాష్ట్రంలో అర్హులైన కోట్ల మంది ప్రజలకు ప్రభుత్వం ఎన్నో రకాల సంక్షేమ పథకాలను, లబ్ధిని చేకూరుస్తోంది. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న పాలనలో.. సమాజం కోసం అహర్నిశలు శ్రమించే జర్నలిస్టులను మాత్రం ఎందుకు విస్మరిస్తున్నారనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న దాదాపు 1 లక్ష మంది వర్కింగ్ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు ఇస్తే ప్రభుత్వానికి వచ్చే నష్టం ఏంటని జర్నలిస్టు సంఘాలు సూటిగా ప్రశ్నిస్తున్నాయి. కోట్లాది రూపాయల బడ్జెట్‌తో పథకాలు అమలు చేస్తున్నప్పుడు, జర్నలిస్టుల గుర్తింపు కార్డుల విషయంలో ఇంత వెనకడుగు ఎందుకనే ఆవేదన వ్యక్తమవుతోంది.

**కక్షపూరిత చర్యలు ఎందుకు?** వార్తల సేకరణలో భాగంగా ప్రభుత్వ లోపాలను ఎత్తిచూపినంత మాత్రాన, జర్నలిస్టులపై కక్షపూరిత ఆంక్షలు విధించడం ఎంతవరకు సమంజసమని క్షేత్రస్థాయి విలేకరులు అడుగుతున్నారు. కొత్తగా తీసుకొచ్చిన నిబంధనలు (జీ.ఓ.) జర్నలిస్టుల గొంతు నొక్కేలా ఉన్నాయనే విమర్శలు వస్తున్నాయి. అధికారుల చుట్టూ, కార్యాలయాల చుట్టూ తిరిగినా అక్రెడిటేషన్లు దక్కని పరిస్థితి కల్పించడం పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఇది కేవలం కార్డుల నిరాకరణ కాదు.. జర్నలిజం వ్యవస్థపైనే ఆంక్షలు విధించడమేనని పలువురు సీనియర్ జర్నలిస్టులు మండిపడుతున్నారు.

**సీఎం సాబ్.. జరా దేకో** క్షేత్రస్థాయిలో అల్లాడుతున్న చిన్న పత్రికల, ఎలక్ట్రానిక్ మీడియా, వెబ్ మీడియా విలేకరుల గోడును ముఖ్యమంత్రి గారు ప్రత్యేకంగా గమనించాలని జర్నలిస్టు లోకం కోరుతోంది. "సీఎం సాబ్.. జరా దేకో" అంటూ తమ ఆవేదనను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. అక్రెడిటేషన్ కార్డుల జారీకి అడ్డంకిగా మారిన సదరు జీవో (జీ.ఓ.)ను తక్షణమే సవరించాలని, నిబంధనలను సరళతరం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

**జర్నలిస్టుల ప్రధాన డిమాండ్లు** ప్రస్తుతం అక్రెడిటేషన్ల జారీకి అడ్డంకిగా మారిన కఠినమైన నిబంధనల జీవోను తక్షణమే సవరించాలి. క్షేత్రస్థాయిలో పనిచేసే ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకూ (చిన్న, పెద్ద పత్రికలు, టీవీ ఛానళ్లు, డిజిటల్ మీడియాతో సహా) ఎలాంటి పక్షపాతం లేకుండా కార్డులు జారీ చేయాలి. ప్రజలకు-ప్రభుత్వానికి వారధిగా ఉండే జర్నలిస్టుల విధులకు ఆటంకం కలిగించేలా ఉన్న ఆంక్షలను తొలగించాలి. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, వర్కింగ్ జర్నలిస్టుల ఆవేదనను అర్థం చేసుకుని, సదరు జీవోను సవరించి అందరికీ న్యాయం చేయాలని క్షేత్రస్థాయి జర్నలిస్టులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. శ్రమకు గుర్తింపునిచ్చి, అక్రెడిటేషన్ల గోలకు ముగింపు పలకాల్సిన బాధ్యత ఇప్పుడు ప్రభుత్వంపైనే ఉంది.

# రచ్చ గుట్టలో మట్టి మాఫియా పంజా!!

- ఎమ్మెల్యేపై బిఆర్ఎస్ తీవ్ర ఆరోపణ
- కోర్టు స్టే ఉన్నా ఆగని తవ్వకాలు
- రూ. 20 కోట్ల విలువైన సహజ వనరుల దోపిడీ
- చర్యలు తీసుకోకుంటే న్యాయపోరాటం
- ప్రజల సంపదను కాపాడుకుంటాం
- బిఆర్ఎస్ నేత వ్యాళ్ల హరీష్ రెడ్డి



**పెద్దపల్లి/ అంతర్గాం: మే 21 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం నియోజకవర్గంలోని అంతర్గాం మండలం పెద్దంపేట రచ్చ గుట్టలో కోర్టు నిషేధాజ్ఞలు ఉన్నప్పటికీ, స్థానిక ఎమ్మెల్యే అండదండలతో యథేచ్ఛగా మట్టి దోపిడీ జరుగుతోందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి తీవ్రంగా ధ్వజమెత్తారు. స్థానిక నేతలతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆయన, ఎటువంటి అనుమతులు లేకుండానే సుమారు 20 కోట్ల విలువైన మట్టిని అక్రమంగా తరలిస్తూ పర్యావరణానికి ముప్పు కలిగిస్తున్నారని మండిపడ్డారు. గతంలో లింగాపూర్‌లో ఇదే తరహా అక్రమాలకు పాల్పడిన ఎమ్మెల్యే, ఇప్పుడు అధికార గర్వంతో ప్రభుత్వ యంత్రాంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. రోడ్డు విస్తరణ పనుల పేరుతో సాగుతున్న ఈ దౌర్జన్యకాండపై అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో న్యాయపరంగా కోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు. సహజ వనరులను కాపాడాల్సిన ప్రజాప్రతినిధి, స్వార్థంతో గుట్టలను కరిగించడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న కాలంలో ప్రజలు, రైతులు ఇలాంటి అవినీతి పాలనకు తప్పకుండా బుద్ధి చెబుతారని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బాధ్యులపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆముల పెద్ద శ్రీనివాస్, స్థానిక బీఆర్ఎస్ ముఖ్య నేతలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన తెలిపారు. అధికారుల నిర్లక్ష్యం వీడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హరీష్ రెడ్డి స్పష్టం చేశారు.

# మరణించిన పలువురు జర్నలిస్టు కుటుంబాలకు ఆర్థిక సహాయం

**జర్నలిస్టుల సంక్షేమ నిధి నుండి నిధులు విడుదల**
**తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి**




**హైదరాబాద్, మే 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** : తెలంగాణ మీడియా అకాడమి ఆధ్వర్యంలో ఇటీవల అకాల మరణం పొందిన పలువురు జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసినట్లు ప్రెస్ అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. గురువారం నాంపల్లిలోని కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో జర్నలిస్టుల సంక్షేమ నిధి కమిటీ 5వ సమావేశం చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఆర్థిక సహాయం కోసం వచ్చిన 29 దరఖాస్తులను కమిటీ సభ్యులు పరిశీలించి 17 మంది మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు, తీవ్ర ప్రమాదాలకు గురైన, దీర్ఘకాలికంగా అనారోగ్యం బారిన పడిన నలుగురు జర్నలిస్టులకు కూడా కమిటీ ఆర్థిక సహాయం మంజూరు చేసింది. ఈ కమిటీ సమావేశంలో ఎంపికైన 17 మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు ఒక లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సాయం, అలాగే ఆయా కుటుంబాలకు ప్రతి నెల మూడు వేల రూపాయల చొప్పున పెన్షన్ ఐదు సంవత్సరాల పాటు అందజేస్తామని ఆయన తెలిపారు. మరణించిన జర్నలిస్టుల కుటుంబాలలో ఎల్.కే.జి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న ఇద్దరు పిల్లలకు ఒక్కొక్కరికి నెలకు ఒక వెయ్యి రూపాయల చొప్పున ట్యూషన్ ఫీజును మంజూరు చేస్తున్నట్లు ఆయన వివరించారు. నలుగురు అనారోగ్యం బారిన పడిన వర్కింగ్ జర్నలిస్టులకు జర్నలిస్టుల సంక్షేమ నిధి నుంచి ఆర్థిక సహాయం మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కమిటీ సమావేశంలో సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ డి.ఎస్. జగన్, మీడియా అకాడమి కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర రావు, అకౌంట్స్ ఆఫీసర్ పూర్ణ చందర్ రావు, మేనేజర్ డి.ఆర్.ఎస్. శైలెశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్, మైనింగ్ అధికారులారా కాస్తా స్పందించండి.

**అత్యంత ప్రమాదకరమైన పేలుడు పదార్థాలు....అలక్ష్యం తో ప్రజలు ఇబ్బంది పడకుండా, ప్రమాదాలు జరగకుండా చూడండి**





**శేరిలింగంపల్లి,మే 21 (వార్తాప్రభ)::** మియాపూర్ సర్కిల్ పరిధిలోని మియాపూర్ డివిజన్ ఎఫ్‌సిఐ కాలనీ, వీడియో కాలనీల మధ్య ఎటువంటి రక్షణ చర్యలు తీసుకోకుండా, నిబంధనలకు విరుద్ధంగా జెలిటిన్ స్టిక్స్ ఉపయోగించి పేలుళ్లకు పాల్పడుతుండటం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. రెండు కాలనీల మధ్య ఎస్ఎన్‌డీపీ ప్రాజెక్ట్ పనులలో భాగంగా చేపట్టిన నాలా నిర్మాణంలో బండరాళ్లు అడ్డు వచ్చాయి. పగులగొట్టేందుకు కాంట్రాక్టర్లు యథేచ్ఛగా అత్యంత ప్రమాదకరమైన పేలుడు పదార్థాలను వినియోగిస్తున్నారు. నిర్మాణ ప్రాంతంలో ఒక సంచి నిండా జెలిటిన్ స్టిక్స్, వాటికి అనుసంధానించే వైర్ల రోల్స్ బహిరంగంగానే ఉంచి నిర్లక్ష్యంగా పనులు నిర్వహిస్తున్నారు. కనీస భద్రతా ప్రమాణాలు పాటించకుండా, నిరంతరం జనాలు నడిచే వీధులలో,ఇళ్ల మధ్య ఇలాంటి పేలుళ్లు జరపడం వల్ల సమీపంలోని భవనాలు బీటలు వారే ప్రమాదం ఉందని ఎఫ్‌సిఐ కాలనీ, వీడియో కాలనీ వాసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రక్షణ వలయాలు (బ్లాంకెటింగ్) లేకుండా చేస్తున్న ఈ బ్లాస్టింగ్స్ వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని భయంతో వణికిపోతున్నారు. నిబంధనల ప్రకారం నివాస ప్రాంతాలలో ఇటువంటి పనులు చేపట్టేటప్పుడు మున్సిపల్, మైనింగ్ అధికారుల నుండి ప్రత్యేక అనుమతులు ఉండాలి. కానీ ఇక్కడ ఎలాంటి నియమాలు పాటించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై సీఎంసీ ఉన్నతాధికారులు, శేరిలింగంపల్లి మున్సిపల్ అధికారులు మరియు స్థానిక పోలీసులు తక్షణమే క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించిన కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు. కాలనీ వాసులు డయల్ 100 కు సమాచారం అందించిన సదరు కాంట్రాక్టర్ పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా వదిలేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## శాశ్వత పరిష్కార దిశగా.... జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్య.

- ఉన్నతాధికారులతో అఖిలపక్ష సమావేశం.
- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శ్రీకాంత్ యాదవ్.



**జవహర్ నగర్, మే 21: (వార్తా ప్రభ)** ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తూ జవహర్ నగర్ ప్రాంత ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్న డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుముఖంగా ఉన్నారని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు గురువారం నగరంలో జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్య శాశ్వత పరిష్కారానికి ఉన్నత అధికారులతో అఖిలపక్ష సమావేశం నిర్వహించి డంపింగ్ యార్డ్ తరలింపు పై నాయకులు తమ ఆలోచనలు సూచించడం జరిగిందన్నారు. అందులో భాగంగానే శుక్రవారం ఉదయం 9 గంటలకు ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి, పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్, శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి తోపాటు జిల్లాలోని కీలకమైన నాయకులందరూ హాజరై డంపింగ్ యార్డ్ ను పరిశీలిస్తారని తెలిపారు. జవహర్ నగర్ ప్రాంతంలోని ప్రజలు దమ్మాయిగూడ ప్రజలు డంపింగ్ యార్డ్ బాధిత ప్రజలందరూ హాజరై డంపింగ్ యార్డ్ వల్ల ఎదురయ్యే సమస్యలను అఖిలపక్ష నేతలకు అధికారులకు వివరించాలని ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## మల్కాజిగిరి లో రాజీవ్ గాంధీకి ఘన నివాళి



**మల్కాజిగిరి మే 21 :(వార్తా ప్రభ ప్రతినిధి):** భారత మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి పురస్కరించుకొని గురువారం మల్కాజ్ గిరి కాంగ్రెస్ పార్టీ కమిటీ మా ప్రియతమ నాయకుడు మైనంపల్లి హనుమంత రావు ఆదేశాల మేరకు న్యూ మిరజాల లగూడ చౌరస్తా లో రాజీవ్ గాంధీ, మౌలాలి చౌరస్తాలో రాజీవ్ గాంధీకి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . ఈ కార్యక్రమంలో బి బ్లాక్ ప్రెసిడెంట్ వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రశేఖర్, సీనియర్ నాయకుడు ప్రసాద్, శ్రీనివాస్ యాదవ్, బాల్ రెడ్డి సంతోష్, మల్కాజ్ గిరి వర్కింగ్ ప్రెసిడెంట్ బి కే శ్రీనివాస్, డివిజన్ ప్రెసిడెంట్ లక్ష్మి, గౌతమ్ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ వైనాల ప్రవీణ్ కుమార్, మల్కాజిగిరి డివిజన్, నేరేడ్మెట్ డివిజన్ ప్రెసిడెంట్ రాఘవన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ ప్రసాద్, మైనార్టీ నాయకులు ఎండి ఫరీద్, సిరిగిరి రాజు, జన్నయ్య, సనాది శంకర్, కన్నమళ్ళ నాగరాజు, శంకర్, శ్రీకాంత్ యాదవ్, మబ్బు బాయ్, మోహన్ యాదవ్, మహిళా నాయకురాలు యూత్ కాంగ్రెస్ నాయకులు, కాలనీ వాసులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ పోచమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో బిజెపి నేత గుండె గణేష్ ముదిరాజ్ ప్రత్యేక పూజలు



**శేరిలింగంపల్లి,మే 21 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి మదినగూడ గ్రామంలో ఘనంగా నిర్వహించిన శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో బీజేపీ సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జాజి రావు,శ్రీను,రాము,శివ తదితరులు పాల్గొన్నారు. మహోత్సవానికి రమేష్ ముదిరాజ్ గ్రామస్తులు, దేవాలయ కమిటీ సభ్యులను ఆహ్వానించారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం....



**గుడ్లవల్లేరు: మే 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్నం 2.30గంటలకు ఎంపీపీ కొడాలి సురేష్ అధ్యక్షతన సాధారణ సర్వ సభ్య సమావేశం నిర్వహించనున్నామని ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ గురువారం తెలిపారు. ఈ సమావేశానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు విధిగా హాజరు కావాలసిందిగా ఆయన కోరారు.

# ఎడిటోరియల్

## విశాఖ 2055 నాటికి ఎలా ఉండబోతోంది ?

విశాఖ ఇప్పటికి రెండు వందల ఏళ్ళ క్రితమే జిల్లాగా ఏర్పాటు అయింది. ఒడిషాలోని కొన్ని ప్రాంతాలతో కలుపుకుని అతి పెద్ద జిల్లాగా విశాఖ మొదట ఉంటూ వచ్చింది. విశాఖ అభివృద్ధి అంతా క్రమానుగతంగా సాగింది. ఒక్కో మెట్టూ ఎక్కుతూ ఈ రోజున ఈ స్థాయిలో ఉంది. విశాఖ అంటే కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలే అని ఇంతకాలం ఒక భావన ఉంది. ఇపుడు ప్రైవేట్ రంగం కూడా పెద్ద ఎత్తున దూసుకుని వస్తోంది. విశాఖలో ఎటు చూసినా వెల్లువలా పెట్టుబడులు వస్తున్నాయి. రాశ్రీంశీ =ముం - జగన్ నోట మళ్లీ 'మావిగన్'.. సీఎం చంద్రబాబుపై ఫుల్ ఫైర్ ఎల్లలు దాటిన అభివృద్ధి : విశాఖ అంటే శివారు గ్రామాల వరకే అభివృద్ధి ఉండేది ఇపుడు మరింతంగా విస్తరిస్తూ ఎల్లలు లేని విధంగా వేగంగా సాగుతోంది. దాంతో విశాఖ మరో మూడు దశాబ్దాల తరువాత ఎలా ఉండబోతోంది ఆనాటి ట్రాఫిక్ పరిస్థితులు ఎలా ఉంటాయి అన్నది ముందే దృష్టిలో ఉంచుకుని సమగ్రమైన రవాణా ప్రణాళిక రూపకల్పన పైన జిల్లా యంత్రాంగం దృష్టి సారించింది. కూటమి ప్రభుత్వం కూడా విశాఖ మీద పూర్తి స్థాయిలో ఫోకస్ పెట్టిన నేపధ్యంలో విశాఖకు సంబంధించిన అభివృద్ధి ఈనాటితో సరి కాదని మరిన్ని దశాబ్దాల తరువాత కూడా ముందే ఊహించి అంచనాకు వచ్చి ప్రగతి పథంలో నిలపాలని భావిస్తున్నారు. విశాఖపట్నం స్పీడ్ గా ఎదుగుతున్న మహా నగరంగా ఉంది. దాంతో విశాఖ మెట్రోపాలిటన్ రీజియన్ లో మెట్రో రైల్ ప్రాజెక్టుల ఏర్పాటుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్యాచరణను రూపొందించాయి. రానున్న కాలంలో మెట్రో రైళ్ళు విశాఖ గుండా సాగుతాయి. ఇక ఈ మెట్రో రైలు ప్రాజెక్టులకు అనుబంధంగా ఏర్పాటు చేయాల్సిన సమగ్ర రవాణా ప్రణాళిక రూపకల్పనపై జిల్లా యంత్రాంగం కీలక సమావేశాన్ని స్టేక్ హోల్డర్స్ తో నిర్వహించారు. ఇక విశాఖ జనాభా ఈ రోజుకు పాతిక లక్షల పై దాటి ఉంది మరో ముప్పయ్యేళ్ళకు ఇంతకు ఇంత పెరుగుతుందని అంచనా ఉంది. దాంతో మెట్రో రైల్ ప్రాజెక్టులు ఏర్పాటులో విశేష అనుభవం కలిగి సిస్ట్రా సంస్థ ప్రతినిధులు 2055 నాటికి విశాఖ రీజియన్ లో జనాభా పెరుగుదలకు అనుగుణంగా నగరం మొత్తం మీద అవసరమైన చోట్ల అండర్ పాస్ లు, ఫుట్ పాత్ లు, సైకిల్ ట్రాకులు, ట్రాఫిక్ సర్వే, దశలవారీగా అమలు తదితర అంశాలపై తాజాగా జిల్లా అధికార యంత్రాంగంతో జరిగిన సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు సిస్ట్రా సంస్థ విశాఖకు సంబంధించి సమగ్ర రవాణా ప్రణాళికను రూపొందించింది. ఇప్పటికే ప్రాథమిక సర్వే పూర్తి చేసింది. ఇక విశాఖ రీజియన్ లో కీలకపాత్ర వహించే సమగ్ర రవాణా ప్రణాళికలో భాగస్వాములైన జీవీఎంసీ, వీఎంఆర్డీఏ పోలీస్ రైల్వే, నేషనల్ హైవేస్, తదితర అధికారులు సలహాలు, సూచనలు,అభ్యంతరాలను వ్రాత పూర్వకంగా తెలియచేసిన మీదట సమగ్ర రవాణా ప్రణాళిక రూపకల్పనకు రంగం సిద్ధం అవుతుంది. ఈ సమగ్ర రవాణా ప్రణాళిక విశాఖ రీజియన్ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుందని, భవిష్యత్ తరాల దృష్టిలో ఉంచుకొని రూపొందించే ఈ కాంప్రెహెన్సివ్ మొబిలిటీ ప్లాన్ ద్వారా నగర అభివృద్ధి మరింత సమర్థవంతంగా జరిగే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

## బక్రీద్ వేళ గోవధ నియంత్రించాలి..

**జంతువు వద్ద చట్టం అమలు చేయాలి...**

**పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబుకు విశ్వహిందూ పరిషత్ వినతి.**



**విజయవాడ పశ్చిమ మే 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బక్రీద్ వేళ గోవధ జరగకుండా చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ విజయవాడ శాఖ ప్రతినిధులు విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ కు విజ్ఞప్తిచేశారు. ఈ మేరకు బుధవారం విజయవాడ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సిపి రాజశేఖర్ బాబును కలిసి విశ్వహిందూ పరిషత్ నేతలు వినతిపత్రం అందజేశారు. ఈనెల 28 బక్రీద్ నేపథ్యంలో గోవుల అక్రమ తరలింపు అడ్డుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు విశ్వహిందూ పరిషత్ నేతలు మీడియాకు తెలియజేశారు. అదేవిధంగా గోవధకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. 1977 జంతువు వద్ద చట్టం అమలు ప్రకారం బక్రీద్ వేల గోవర్ధన్ అడ్డుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు వీహెచ్పీ నేతలు తెలియజేశారు. పరమ పవిత్రమైన గోవులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి హిందువుకు ఉందని గుర్తు చేశారు.

## అన్న క్యాంటీన్ల వద్ద ప్రజలకు ఎండ తాకిడి లేకుండా ప్రత్యేక నీడ ఏర్పాట్లు



**విజయవాడ పశ్చిమ మే 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రస్తుతం నగరంలో కొనసాగుతున్న తీవ్రమైన ఎండల దృష్ట్యా ప్రజల సౌకర్యార్థం విజయవాడ నగరపాలక సంస్థ ప్రత్యేక చర్యలు చేపట్టిందని, నగర పరిధిలో ఉన్న అన్ని అన్న క్యాంటీన్ల ముందు ప్రజలు ఎండలో ఇబ్బందులు పడకుండా తాత్కాలిక నీడ ఏర్పాట్లు చేసినట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ, బుధవారం రాత్రి నుండి మొదలుపెట్టి గురువారం ఉదయం కల్లా నగరంలోని 11 అన్న క్యాంటీన్ల వద్ద వీఎంసీ సిబ్బంది ప్రత్యేకంగా తాత్కాలికంగా నీడ కల్పించే ఏర్పాట్లు పూర్తి చేశారని, ముఖ్యంగా మధ్యాహ్న సమయంలో అన్న క్యాంటీన్లకు అధిక సంఖ్యలో ప్రజలు వస్తారు కాబట్టి, క్యూలైన్లలో వేచి ఉండే సమయంలో ఎండ తీవ్రత వల్ల అసౌకర్యం కలగకుండా ఈ చర్యలు తీసుకున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు.ప్రజల ఆరోగ్యం మరియు సౌకర్యం మా ప్రాధాన్యతని, ఎండ తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో అన్న క్యాంటీన్ల వద్దకు వచ్చే ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా నీడ ఏర్పాట్లు చేశారని, అలాగే త్రాగునీటి సరఫరాను కూడా పెంచి, క్యాంటీన్లకు వచ్చే వారి దాహార్తిని తీర్చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.అదేవిధంగా నగరంలో హీట్‌వేవ్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని, మధ్యాహ్న సమయంలో అవసరం లేకపోతే బయటకు రాకుండా ఉండాలని, తగినంత నీరు తీసుకోవాలని సూచించారు.

## నవమల్లెతీగ పురస్కారం-2026 కోసం కవితలకు ఆహ్వానం




**విజయవాడ పశ్చిమ మే 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మంచి సాహిత్యాన్ని 'రికార్డు' చేయాలన్న సత్సంకల్పంతో 2013లో నవమల్లెతీగ పురస్కారాన్ని ప్రారంభించామని మల్లెతీగ మాస పత్రిక సంపాదకులు కలిమిశ్రీ ఓ ప్రకటనలో తెలిపారు. 2013 నుండి కరోనా వరకు నిరాటంకంగా ఏడేళ్ళపాటు కొనసాగించాం. ఆ తర్వాత కొన్ని కారణాల చేత ఈ పురస్కారాన్ని కొనసాగించలేకపోయాం. మళ్లీ ఈ సంవత్సరం నుండి మల్లెతీగ పురస్కారాన్ని కొనసాగించబోతున్నామని తెలియజేయడానికి సంతోషిస్తున్నామని కలిమిశ్రీ అన్నారు.'మల్లెతీగ పురస్కారం-2026'కు తెలుగు కవులందర్నీ ఆహ్వానిస్తున్నాం. కవితలు సామాజికాంశాల్ని స్పృశించేవిగా వుండాలి. ఈ పోటీ కోసం ప్రత్యేకంగా రాసిన కవితల్ని మాత్రమే పంపాలి. సమాజంలో వున్న ఏ సమస్యనైనా కవితగా మలచవచ్చు. కవిత నిడివి విషయంలో క్లుప్తత పాటించాలి. పెద్ద కవితలు పోటీకి స్వీకరించడం కుదరదు. కవిత కాగితానికి ఒక వైపే రాయాలి. కవిత రాసిన కాగితంపై పేరూ, చిరునామాలు రాయకూడదు. విడిగా హామీపత్రం రాస్తూ అందులో మీ పేరు, చిరునామా రాయాలని పేర్కొన్నారు. కవితతోపాటు మీ ఫొటో కూడా పంపాలి. కవిత ఒక కాపీని మీ దగ్గర వుంచుకోవాలి. మాకు పంపిన కవితల్ని తిప్పి పంపడం కుదరదు. కీ.శే. వజ్జల విజయలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమారుడు జవాన్ల గేయ రచయిత (ప్రస్తుతం నవమల్లెతీగలో 'వృద్ధోపనిషత్' గేయాలు రాస్తున్నారు) వజఝల కృష్ణమూర్తి శర్మ-యుఎస్ఏ సహృదయ సౌజన్యంతో ఈ పురస్కారాన్ని మల్లెతీగ సాహిత్యం సేవాసంస్థ కొనసాగిస్తుంది.ప్రధాన పురస్కారం పొందిన కవికి రూ. 8,000/-ల నగదుతో సత్కారం వుంటుంది. ఆత్మీయ పురస్కారం పొందిన ఐదుగురి కవులకు రూ. 1,000/-ల చొప్పున నగదుతో సత్కారం వుంటుంది. పురస్కార గ్రహీతలు విజయవాడలో జరిగే పురస్కార ప్రదానోత్సవ సభకు తప్పక హాజరై పురస్కారాన్ని స్వయంగా తీసుకోవాలి. పురస్కార గ్రహీతలకు నగదుతోపాటు శాలువా, జ్ఞాపిక, సర్టిఫికెట్టు వుంటాయి. ప్రధాన పురస్కారం పొందిన కవి/కవయిత్రి ఫోటో నవమల్లెతీగ మాసపత్రిక ముఖచిత్రంపై రంగుల్లో వస్తుంది. కవితల్ని కొరియర్ లేదా రిజిస్టర్ పోస్టులో పంపాలి.ఎడిటర్, నవమల్లెతీగ మాసపత్రిక, 26-16-4, టి.ఎఫ్ - 1, శుభశ్రీ టవర్స్, ఉయ్యూరు జమీందారు స్ట్రీట్, గాంధీనగర్, విజయవాడ - 520 003 చిరునామాకు జూన్ 30వ తేదీలోగా పంపాలి.ఈ మెయిల్ ద్వారా కవితల్ని పంపేవారు malleteega.sss@gmail.com కు పంపవచ్చు.పూర్తి వివరాలకు 92464 15150 నెంబరులో సంప్రదించవచ్చని మల్లెతీగ మాస పత్రిక సంపాదకులు కలిమిశ్రీ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

### ఇంధనం పొదుపు బాటలో మేముసైతం అంటూ.........

## సైకిళ్ళు,కాలి నడకన విధులకు హాజరు ఐన మిల్క్ ఫ్యాక్టరీ సిబ్బంది



**విజయవాడ పశ్చిమ మే 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇంధనం పొదుపు బాటలో మేముసైతం అంటూ మిల్క్ ఫ్యాక్టరీ సిబ్బంది గురువారం సైకిళ్ళు, కాలిబాట లో తమ తమ విధులను హాజరయ్యారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ , రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో, కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు "Save Fuel for a Stronger Future" పిలుపు మేరకు గురువారం ఉదయం కృష్ణా మిల్క్ యూనియన్ ఫ్యాక్టరీలో పని చేసే అధికారులు మరియు సిబ్బంది సైకిళ్ళు, నడక, ప్రజా రవాణా వాహనాలు ద్వారా సుమారు 400 మంది విజయవాడ మిల్క్ ఫ్యాక్టరీ నందు తమ విధులకు హాజరయ్యారు.అలాగే సమితి వీరవల్లి ఫ్యాక్టరీలో విధులు నిర్వహించే సిబ్బంది కూడా తమ వ్యక్తిగత వాహనాలను వినియోగించకుండా విజయవాడ నుండి సమితి బస్సులో విధులకు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఛైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ కృష్ణా మిల్క్ యూనియన్ సిబ్బందిని మనస్ఫూర్తిగా అభినందిస్తూ, "మనకు కన్నతల్లి ఎంత గొప్పదో, మన దేశం కూడా అంతే గొప్పదని", యుద్ధ వాతావరణం మరియు క్లిష్ట పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి స్ఫూర్తితో గురువారం ప్రారంభమైన ఈ బృహత్తర కార్యక్రమాన్ని, భవిష్యత్తులో కూడా ప్రతి గురువారం నిబద్ధతతో, సామాజిక బాధ్యతగా సమితి సిబ్బంది అందరూ తమ కర్తవ్యంగా కొనసాగించనున్నట్లు" తెలిపారు.మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ,"ఇంధన పొదుపు అనేది కేవలం ఆర్థిక ప్రయోజనం మాత్రమే కాదు, దేశ భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ తీసుకోవాల్సిన బాధ్యత. సమితి సిబ్బంది అందరూ ఈ కార్యక్రమాన్ని ఆదర్శంగా కొనసాగించాలని" సూచించారు.

### విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి

## ఎమ్మెల్యే సుజనా చౌదరి కృషి అభినందనీయం

**ప్రముఖ సామాజికవేత్త ఆకుల శ్రీనివాస్ కుమార్**



**విజయవాడ పశ్చిమ మే 21: (వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గంనకు సంబంధించి పలు సమస్యల పరిష్కారం కోసం పశ్చిమ శాసనసభ్యులు వై. సుజనా చౌదరి చేస్తున్న కృషి అభినందనీయమని ప్రముఖ సామాజికవేత్త ఆకుల శ్రీనివాస్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాల మేరకు పశ్చిమ నియోజకవర్గం లోని పలు ప్రజా సమస్యలు అలాగే వివిధ రైల్వే సమస్యలు పరిష్కారం కొరకు డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ ఆఫీసర్, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఎం.మధు ,సుజనా ప్రాజెక్ట్ సెంటర్ ప్రతినిధి ఉదయ్, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ లతో కలసి పలు సమస్యలను పరిశీలించడం జరిగిందన్నారు. పంజా సెంటర్ నుండి రైల్వే ఇన్స్టిట్యూట్ (తూర్పు రైల్వే బుకింగ్ కార్యాలయం) వరకు ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జీను పాదచారుల వినియోగం కోసం మరమ్మత్తులు చేయడంతో పాటు, అసాంఘిక కార్యకలాపాలను నివారించేందుకు పోలీసు భద్రతను కల్పించడం కోసం శాసనసభ్యులు సుజనా చౌదరి చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. మీసాల రాజారావు వంతెన నుండి ప్రధాన రైల్వే స్టేషన్ ప్రవేశ ద్వారం వరకు బి ఆర్ టి ఎస్ రోడ్డును అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.గతంలో తమిళ పాఠశాల నిర్వహణ కోసం జలవనరుల శాఖ ఇచ్చిన భూమి లీజు కాలపరిమితి పూర్తయి ప్రస్తుతం ఖాళీగా ఉన్నందున స్థానిక ప్రజల అవసరాల కోసం ఆ భూమిని కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ఉపయోగించేందుకు గల అవకాశాలను ఎమ్మెల్యే పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి సూచనల మేరకు రైల్వే అధికారులు ఎర్రకట్ట ఆర్‌ఓబిల నిర్మాణ నిమిత్తం మూడు కొత్త నాలుగు లేన్ల రైల్వే ఓవర్ బ్రిడ్జీల (ఆర్‌ఓబి) నిర్మాణం కోసం వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక (డి పి ఆర్)ను తయారు చేసే బాధ్యతను రైల్వే అధికారులు పీఎం గతి శక్తి యూనిట్ కి అప్పగించారనీ, తద్వారా నగరంలో ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందని పేర్కొన్నారు.విద్యాధరపురంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రతిపాదిత సముదాయంలో బహుళ ప్రయోజన ఇండోర్ స్పోర్ట్స్ హాల్, స్విమ్మింగ్ పూల్ , హాకీ స్టేడియం ఉంటాయి, వివిధ క్రీడలు మరియు శిక్షణ కార్యకలాపాలకు సౌకర్యాలను అందించేందుకు ఎమ్మెల్యే చర్యలు తీసుకుంటున్నట్లు ఆకుల శ్రీనివాస్ వివరించారు. కేంద్ర ప్రభుత్వ ఖేలో ఇండియా పథకం కింద 28 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టును ప్రతిపాదించడం జరిగిందన్నారు. సితార జంక్షన్ ఉత్తర వైపున ఉన్న ఖాళీ స్థలాన్ని ప్రజా సౌకర్యాలు, వినోదం కోసం అభివృద్ధి చేయడం కోసం చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. భవానిపురం లారీ స్టాండ్ ప్రాంతంలో నూతన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి స్థాపన కోసం ఎమ్మెల్యే సుజనా చౌదరి తగిన ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. హౌసింగ్ కాలనీలోని జీవో నెం. 76-53-114 గల ఇల్లు మరియు సమీపంలోని ఇల్లు నిర్మాణపరంగా ప్రమాదకర స్థితిలో ఉండి నివాసయోగ్యంగా లేనందున వాటిని తొలగించి తిరిగి పునర్ నిర్మాణం చేసేందుకు సూచనలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. దర్గా భూములు ముస్లిం సమాజం ప్రయోజనం, వినియోగం కోసం పాఠశాల, కమిటీ హాల్ లేదా సామూహిక వసతి హోమ్ వంటి కమ్యూనిటీ సౌకర్యాల ఏర్పాటుకి సుజనా చౌదరి పరిశీలిస్తున్నట్లు ఆకుల శ్రీనివాస్ పేర్కొన్నారు. కాపు కళ్యాణ మండపం ప్రతిపాదనను కూడా సాధ్యమైనంత త్వరగా అమలు చేసేందుకు ఆయన కృషి చేస్తున్నట్లు వివరించారు. రానున్న 2028 కృష్ణా పుష్కరాల దృష్ట్యా బెర్మ్ పార్క్ నుండి ఇబ్రహీంపట్నం వద్ద ఫెర్రీ పాయింట్ వరకు కట్టరోడ్డును ప్రతిపాదిత నదీతీర అభివృద్ధి మరియు విస్తరణ ద్వారా కృష్ణా నదీతీరం వెంబడి ఆహ్లాదకర వాతావరణం ఏర్పాటు చేసి పర్యాటకం, ప్రజా వినోదం లతోపాటుగా స్థిరమైన పట్టణ అభివృద్ధిని ప్రోత్సహించడానికి సుజనా చౌదరి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. దుర్గగుడి అభివృద్ధి దేవాలయ మాస్టర్ ప్లాన్లో భాగంగా రెండవ ఘాట్ రోడ్డు నిర్మాణాన్ని ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రతిపాదించారని తెలిపారు. సైన్స్ సెంటర్ స్థలంలో సైన్స్ మ్యూజియం ఏర్పాటు చేయడం ద్వారా యువత, విద్యార్థులకు ఉపయోగపడేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. కుమ్మరిపాలెం సెంటర్ వద్ద ఉన్న విపరీతమైన రద్దీ ఉన్న రోడ్డు ప్రాంతంలోని దళవాయి సుబ్బరామయ్య మున్సిపల్ స్కూల్ ను ప్రత్యామ్నాయ ప్రాంతానికి తరలించి ఆ ప్రాంతంలో కమర్షియల్ కాంప్లెక్స్ లేదా వృత్తిపరమైన శిక్షణ కేంద్రంగా తీర్చిదిద్దగల అవకాశాలను పరిశీలించడం జరుగుతుందన్నారు. వన్ టౌన్ -టూ టౌన్ ప్రాంతాలను అనుసంధానిస్తూ కాలే కాళేశ్వరరావు మార్కెట్ వద్ద రెండు ఖానాలతో కూడిన రైల్వే అండర్ బ్రిడ్జి (ఆర్ యు బి) అదనంగా మరో ఖానా ఏర్పాటు చేయాలని రైల్వే అధికారుల దృష్టికి సుజనా చౌదరి తీసుకెళ్లినట్లు తెలిపారు. నిజాం గేట్ (వించిపేట) ప్రాంతంలో వర్షపు నీటి కాలువ సమస్యను పరిష్కరించడం కోసం ఎమ్మెల్యే సుజనా చౌదరి తగిన కృషి చేస్తున్నట్లు వివరించారు. వీటితోపాటు ఇంకా అనేక ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే సుజనా చౌదరి నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రైల్వే పరమైన సమస్యల పరిష్కారం కోసం విజయవాడ రైల్వే డిఆర్‌ఎం కు సుజనా చౌదరి లేఖ రాయడం జరిగిందని తెలిపారు.

## విద్యార్థుల భద్రతే మా ప్రథమ ప్రాధాన్యత

**నగర వ్యాప్తంగా స్కూల్, కాలేజీ బస్సుల ఫిట్‌నెస్‌ను విస్తృతంగా తనిఖీ చేసిన ట్రాఫిక్ పోలీస్ అధికారులు.**

**విజయవాడ పశ్చిమ మే 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో, పాఠశాల మరియు కళాశాల విద్యార్థుల రవాణా భద్రతను కాపాడడమే లక్ష్యంగా చేసుకుని నగర వ్యాప్తంగా స్కూల్, కాలేజీ బస్సుల తనిఖీలను నిర్వహించాలని నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు ట్రాఫిక్ డి.సి.పి. శ్రీమతి షిరిన్ బేగం ఐ.పి.ఎస్. సూచనలతో ట్రాఫిక్ పోలీస్ అధికారులు నిబంధనల ప్రకారం విద్యాసంస్థల బస్సులు నడుస్తున్నాయా లేదా అనే అంశంపై ట్రాఫిక్ అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఈ రోజు నాల్గవ ట్రాఫిక్ ఎ.సి.పి. శ్రీ డి.పావన్ కుమార్ పర్యవేక్షణలో నాల్గవ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీ కృష్ణ బాబు వారి సిబ్బందితో కలిసి పటమట లోని ఎస్.ఆర్.కె.కళాశాల లోని కలశాల బస్సులకు తనిఖీ నిర్వహించి బస్సులకు సంబంధించిన ఫిట్‌నెస్ సర్టిఫికేట్ (ఎఫ్ సీ), ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్లు సక్రమంగా ఉన్నాయా, బస్సుల్లో ఎమర్జెన్సీ ఎగ్జిట్ (అత్యవసర ద్వారం), ఫస్ట్ ఎయిడ్ బాక్స్, మరియు వర్కింగ్ కండిషన్‌లో ఉన్న ఫైర్ ఎక్స్‌టింగిషర్లు (అగ్నిమాపక పరికరాలు) ఉన్నాయా, బస్సు డ్రైవర్లకు హెవీ వెహికల్ లైసెన్స్‌తో పాటు అనుభవం ఉందో లేదో సరిచూశారు.అనంతరం అధికారులు మాట్లాడుతూ..... విద్యార్థుల ప్రాణాలతో ముడిపడి ఉన్న వాహనాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని హెచ్చరించారు.





బస్సులలో విద్యార్థులను సీటింగ్ సామర్థ్యానికి మించి ఎక్కించుకోకూడదని, నిబంధనలు ఉల్లంఘించిన, ఫిట్‌నెస్ లేని బస్సులను నడిపిన విద్యాసంస్థల యాజమాన్యాలపై మరియు డ్రైవర్లపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, భారీ జరిమానాలతో పాటు వాహనాలను సీజ్ చేస్తామని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను స్కూళ్లకు పంపే వాహనాల భద్రతను గమనించాలని కోరారు.రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ, సురక్షితమైన ప్రయాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## బాటసారులకు ఆటో కార్మికుల మజ్జిగ పంపిణీ

**సామాజిక కార్యక్రమాలలో దాతలు ముందుకు రావాలి.**

**ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు మాగం ఆత్మ రామ్**




**విజయవాడ పశ్చిమ మే 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జై విజయదుర్గా భవాని ఆటో స్టాండ్ ఆధ్వర్యంలో భవానిపురం చర్చి సెంటర్ వద్ద బాటసారులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం గురువారం ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమం యూనియన్ గౌరవాధ్యక్షులు మాగం ఆత్మ రాము ప్రారంభించి మాట్లాడుతూ ఎండలను దృష్టిలో ఉంచుకొని పాఠశాలను తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వారి ఆరోగ్యాలను కాపాడుకోవాలని కోరారు. తప్పని పరిస్థితిలో బయటకు వచ్చిన బాటసారిలకు దాతలు వారి శక్తి మేరకు మజ్జిగ మంచినీరు పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో స్టాండ్ అధ్యక్షులు పప్పులు తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులు రాయ లింగారెడ్డి, కార్యదర్శి మార్నేని బ్రహ్మయ్య, సహాయ కార్యదర్శి కొండా మహేందర్ రెడ్డి, కోశాధికారి కొండా కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ షాపుల బంద్ విజయవంతం

**కృష్ణా జిల్లా ఫార్మా డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి**




**విజయవాడ పశ్చిమ, మే 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆన్ లైన్ మెడిసిన్ అమ్మకాలు నిషేధించాలని, తదితర సమస్యల పరిష్కారం కోసం బుధవారం దేశవ్యాప్తంగా తలపెట్టిన మెడికల్ షాప్ ల బంద్ కృష్ణాజిల్లాలో విజయవంతమైందని కృష్ణా జిల్లా ఫార్మా డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అమ్మతల్లి రవీంద్రనాథ్ రెడ్డి చెప్పారు. ఆన్‌లైన్‌లో మందుల అమ్మకాలను వ్యతిరేకిస్తూ బంద్‌కు పిలుపునిచ్చిన ఆల్ ఇండియా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ల పిలుపుమేరకు జిల్లాలో హోల్సేల్ , రిటైల్ మెడికల్ షాపుల వారందరూ షాపులను మూసివేసి స్వచ్ఛందంగా బంద్ పాటించారని చెప్పారు.ఆన్‌లైన్‌లో మందులు సరఫరా వలన ప్రజల ఆరోగ్యాలకు ప్రమాదం వాటిల్లుతుందని చెప్పారు. కార్పొరేట్ డిస్కౌంట్ లను నిలిపివేయాలని, నకిలీ మందులు అరికట్టాలని తదితర అనేక సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా మెడికల్ షాప్ ల బంద్ నిర్వహించడం జరిగిందని చెప్పారు. కాగా ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో రవీంద్రనాథ్ రెడ్డి తో పాటు అసోసియేషన్ కార్యదర్శి డి వి. నారాయణ, అసోసియేషన్ నాయకులు నిఖిల్ ఆనంద్, కె. నారాయణ, చిరంజీవి, శివ, మక్బూల్, నారాయణ, చేతన్ గుప్తా, ప్రసాద్, రామకృష్ణ, పుల్లారావు, శ్రీనివాసరావు, రజాక్, ఆలీ, శ్రీను, కుమార్ ,ప్రసాద్ , కిరణ్, పి. శ్రీనివాసరావు, ప్రసన్న, లలిత్, ప్రేమ్ కుమార్, నాయుడు, సాయిరాం, వెంకటేశ్వరరావు ,రవి, సతీష్, రవీంద్ర నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమ తహసీల్దార్ ఆధ్వర్యంలో ఒక నెల ఒక గ్రామం 4 పర్యాటనలు కార్యక్రమం




**విజయవాడ పశ్చిమ మే 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ తహసీల్దార్ డి రిబ్కా రాణి ఆధ్వర్యంలో గురువారం ఒక నెల ఒక గ్రామం నాలుగు పర్యటనలు కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సమస్యల పరిష్కరణ వేధికగా విజయవాడ పచ్చిమనియోజగ వర్గంలో భవానిపురం హెచ్ బి కాలనీ లో వి ఎమ్ సీ కల్యాణ మడపంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రోగ్రామ్ 3వ,వారము జరిగింది.రెవెన్యూ, ఇతర సమస్యలు, రైస్ కార్డ్, హౌస్ సైట్ అప్లికేషన్లు లూ తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో విజయవాడ పశ్చిమ తహశీల్దార్ డి.రిబ్కా రాణి , సర్వేయర్ రవితేజ, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ హరీష్ ,ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు...

# ప్రొఫెసర్ నాగేశ్వరరావుపై మండిపడ్డ ఎన్ టీ ఆర్ జిల్లా జనసేన పార్టీ నాయకులు

**విజయవాడ పశ్చిమ మే 21 :,(వార్తా ప్రభ ప్రతినిధి)**జనసేన పార్టీపై, పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై, మంత్రి నాదెండ్ల మనోహర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న ప్రొఫెసర్ నాగేశ్వరరావుపై పార్టీ పీఏసీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోతిరెడ్డి అనిత, జనసేన పార్టీ సీనియర్ నాయకులు దోమకొండ అశోక్, నెరుసు కృష్ణాంజనేయులు, రుద్ర శేఖర్ నాయుడు, మద్దిల రామకృష్ణ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను ఆదేశాల మేరకు వారు మీడియాతో మాట్లాడారు. మేధావి అని చెప్పుకునే ప్రొఫెసర్ నాగేశ్వరరావు దిగజారి జనసేన పార్టీపై అసత్య ప్రచారాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వెల్లడించారు. ఒక రాజకీయ పార్టీకి పూర్తి అనుకూలంగా మాట్లాడుతూ అది తన విశ్లేషణ అని చెప్పడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. అక్రమ ఆస్తులు సంపాదించి, కేంద్ర దర్యాప్తు సంస్థల కేసులు నమోదు చేసి సుమారు 16 నెలలు పైగా జైల్లో ఉన్న వ్యక్తికి అనుకూలంగా మాట్లాడటంలో ఆంతర్యం ఏంటో ప్రజలకు వివరించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి తన ధ్యేయంగా, ప్రజాసేవలో ముందుకు వెళ్తున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని రాష్ట్ర ప్రజలందరూ గమనించారన్నారు. జనసేన పార్టీపై, పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై,



మంత్రి నాదెండ్ల మనోహర్ పై చేసిన వ్యాఖ్యలు తక్షణమే వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కేంద్ర మంత్రుల దగ్గరికి వెళ్లిన ప్రతిసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నిధులు తీసుకురావడంలో ఎంతో కృషి చేశారు. అన్న విషయాన్ని మేధావి అని చెప్పుకునే ప్రొఫెసర్ నాగేశ్వరరావు మర్చిపోయారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో పంచాయతీరాజ్ శాఖకు దేశంలోనే అత్యధికంగా 13 అవార్డులు అందుకున్నాయనీ గుర్తు చేశారు. జల జీవన్ మిషన్ ద్వారా కేంద్రం నుండి అత్యధిక నిధులు తీసుకువచ్చి గ్రామాలలో మంచినీటి వసతులు కల్పించి ప్రజలకు మేలు చేసిన వ్యక్తిగా నిలిచారన్నారు. గిరిజన ప్రాంతాల్లో స్వయంగా పర్యటించి, కూడా మౌలిక వసతులు కూడా కల్పించిన ఘనత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి దక్కిందని తెలిపారు. హైదరాబాదులో కూర్చొని ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై విశ్లేషణ చేస్తున్నానని అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. రోజురోజుకి రాష్ట్రంలో జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి పెరుగుతున్న ప్రజాదారణ చూడలేకే ఒక వర్గానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా పేటీఎం బ్యాచ్ తో కలిసి ప్రొఫెసర్ నాగేశ్వరరావు చేస్తున్న అసత్య ఆరోపణలను రాష్ట్ర ప్రజలే ఖండిస్తున్నారని పేర్కొన్నారు. నీతి నిజాయితీతో ప్రజలకు సేవ చేయాలనే గొప్ప సంకల్పంతో ముందుకు వచ్చిన రాజకీయ నాయకుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. అటువంటి వ్యక్తిపై నిరాధారంగా చేస్తున్న ఆరోపణలు ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో చేసిన విధ్వంసాన్ని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ఏమాత్రం కనిపించడం లేదా అని ప్రొఫెసర్ నాగేశ్వరరావుని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పోతిరెడ్డి రమణ, 63వ డివిజన్ జనసేన అధ్యక్షులు చిగుళ్ళ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా యూనివర్సిటీ పరీక్ష ఫలితాలు విడుదల.

**రీ వాల్యుయేషన్ చివరి తేదీ జూన్ 10.**



**మచిలీపట్నం మే 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణా విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహించిన యూజీ IV సెమిస్టర్, పీజీ, బి. ఫార్మసీ, ఎం.ఫార్మసీ, లా ఎడ్యుకేషన్ కోర్సుల వన్ టైమ్ ఆపర్చునిటీ పరీక్షలతో పాటు ఎల్. ఎల్.బి / బి.ఏ.ఎల్. ఎల్.బి I ఌ V సెమిస్టర్, ఎల్.ఎల్.ఎం । సెమిస్టర్ బి.పి.ఎడ్ / డి.పి.ఎడ్ IV సెమిస్టర్ రెగ్యులర్ ఌ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను ఉపకులపతి ప్రొఫెసర్ కూన రామ్ జి విడుదల చేసినట్లు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణాధికారి డా. పి. వీర బ్రహ్మాచారి తెలిపారు. విద్యార్థులు తమ ఫలితాలను విశ్వవిద్యాలయం అధికారిక వెబ్సైట్లో పరిశీలించవచ్చని సూచించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొఫెసర్ కూన రామజీ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పరీక్షల నిర్వహణలో పారదర్శకతకు విశ్వవిద్యాలయం కట్టుబడి ఉందని తెలిపారు.విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్. ఉష విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే, యూజీ IV సెమిస్టర్ మరియు ఎల్.బి / బి.ఏ.ఎల్. ఎల్.బి IV V సెమిస్టర్, ఎల్.ఎల్.ఎం I సెమిస్టర్ మరియు బి.పి.ఎడ్ / డి.పి.ఎడ్ IV సెమిస్టర్ రెగ్యులర్ ఌ సప్లిమెంటరీ పరీక్షల రీ వాల్యుయేషన్ ఫీజు చెల్లింపుకు చివరి తేదీగా 10-06-2026 నిర్ణయించబడినట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు నిర్ణీత గడువులోపు ఫీజును చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## వాటర్ ప్లాంట్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**- ఎమ్మెల్యే యార్లగడ్డ**

**-ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వాటర్ ప్లాంట్లలో అధికారుల తనిఖీలు**



**గన్నవరం, మే 21 :(వార్తా ప్రభ ప్రతినిధి):** గన్నవరం నియోజకవర్గంలోని ప్రజలకు తాగునీటిని అందిస్తున్న పబ్లిక్, ప్రైవేటు వాటర్ ప్లాంట్లలో పూర్తిస్థాయి నాణ్యత ప్రమాణాలు పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశించారు. వేసవి ఎండల తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా నాణ్యత లేని, కలుషిత తాగునీరు సేవించడం ద్వారా ప్రజలు వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉన్నందున తక్షణం గన్నవరం నియోజకవర్గంలోని ప్రైవేటు, పబ్లిక్ వాటర్ ప్లాంట్లలో తనిఖీలు నిర్వహించి సదరు ప్లాంట్ల ద్వారా సరఫరా అవుతున్న నీటిని ల్యాబ్ లలో పరీక్షలు చేయించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో ఫోన్లో మాట్లాడిన యార్లగడ్డ తక్షణం అన్ని వాటర్ ప్లాంట్లను పరిశీలించి నిర్దిష్టమైన నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్లాంట్లలో ఎప్పటికప్పుడు ఫిల్టర్లు మార్చేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. నిర్దిష్ట నాణ్యతా ప్రమాణాలు పాటించని, నిబంధనలు ఉల్లంగించిన ప్లాంట్ల యజమానులపై తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. గన్నవరం నియోజకవర్గంలోని ప్రజలందరికీ సురక్షిత తాగునీరు అందించటమే లక్ష్యంగా అధికారులు క్రమం తప్పకుండా వాటర్ ప్లాంట్లను తనిఖీ చేయాలని, తనిఖీల నివేదికను ఉన్నతాధికారులతో పాటు తనకు సమర్పించాలని ఆదేశించారు.

## సంపూర్ణ ఆరోగ్యం, ఆనందానికి యోగా చేయండి - కలెక్టర్ డికె బాలాజీ.



**మచిలీపట్నం మే 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సంపూర్ణ ఆరోగ్యానికి యోగా ఎంతగానో తోడ్పడుతుందని ప్రతి ఒక్కరి జీవనశైలిలో యోగా భాగం కావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు ఇటీవల జాతీయ స్థాయిలో నిర్వహించిన సర్వేలో కృష్ణా జిల్లా కలెక్టర్ డికె బాలాజీ అత్యంత ప్రతిభావంతులైన 100 మంది కలెక్టర్ల జాబితాలో స్థానం సంపాదించి, అత్యంత ఉత్తమ కలెక్టర్ గా ఎంపిక అయిన విషయం అందరికీ విధితమే.ఈ నేపథ్యంలో గురువారం ఉదయం మచిలీపట్నం గాంధీనగర్ లోని వాకర్స్ అసోసియేషన్ హాలు లో నిత్యం జరిగే యోగా తరగతుల అనంతరం యోగా గురువులు, సభ్యులు అందరూ కలిసి కృష్ణా జిల్లా కలెక్టర్ డికె బాలాజీ ని శాలువలు, పూలమాలలు, పండ్లు, పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించారు. ఆంధ్ర ప్రదేశ్ యోగ సభ, మచిలీపట్నం శాఖ ఆధ్వర్యంలో మచిలీపట్నం లోని చింతకుంట పాలెం యోగాశ్రమం, గొడుగుపేట శంకర మఠం యోగాశ్రమం, రాజుపేట లోని ఆనందాశ్రమం, కాస్మోపాలిటన్ క్లబ్ యోగాశ్రమం, చిలకలపూడి మిడ్ ల్యాండ్ యోగాశ్రమం, గాంధీనగర్ లోని వాకర్స్ అసోసియేషన్ యోగాశ్రమం లోని యోగా గురువులు, సభ్యులు అందరూ ఈ సన్మాన కార్యక్రమం లో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ బాలాజీ తో పాటు ఆయన సతీమణి పృథ్వీ కళ్యాణి ని, తండ్రి కృష్ణయ్య శెట్టి ని కూడా పుష్పగుచ్చాలు, పూలమాలలు, పళ్ళు, శాలువాలతో ఆనందోత్సాహాలతో సన్మానించారు. తొలుత యోగా సభ్యురాలు రాజకుమారి హిందూ సాంప్రదాయం ప్రకారం కలెక్టర్ సతీమణి పృథ్వీ కళ్యాణి ని ఆహ్వానిస్తూ బొట్టు పెట్టి, నూతన వస్త్రం బహూకరించి, పళ్ళు, పూల మాలలతో సత్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిత్యం యోగ సాధన చేస్తే, సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, జీవితం అంతా సుఖ, సంతోషాలతో ఆనందంగా జీవించవచ్చన్నారు.అవయవాలు ఉన్నంతవరకు ఆసనాలు వేద్దామని, ప్రాణాలు ఉన్నంతవరకు ప్రాణాయామం చేద్దామని పిలుపునిచ్చారు..యోగా సాధన వలన తాను విధి నిర్వహణలో ఒత్తిడికి గురి కాకుండా సకాలంలో సరైన నిర్ణయాలు తీసుకోగలుగుతున్నానన్నారు.ప్రజలు అందరూ నిత్య జీవితంలో యోగ సాధన ను ఒక భాగం గా అలవరుచుకోవాలనీ, ప్రతి ఒక్కరూ భాగస్వాములై ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించాలని హితవు పలికారు.యోగా గురువులు ఘంటసాల గురునాథ్ బాబు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ నిరాడంబరతకు, మానవత్వానికి నిలువెత్తు నిదర్శనమన్నారు, ఎంతో సౌమ్యంగా వ్యవహరిస్తూ, అతి సామాన్యులకు కూడా అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎంతో ఓపికగా వింటూ ఎంతో శ్రద్ధతో అందరికీ సహాయం చేస్తూ, సహచర ఉద్యోగులు అందరినీ గౌరవంగా చూస్తున్నారని ప్రశంసించారు., జిల్లాలో వినూత్న పథకాలను ప్రవేశ పెట్టి, జిల్లా ను ప్రగతి పథంలో పరుగులు పెట్టిస్తూ , రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారుల మన్ననలు పొందుతున్నారని కొనియాడారు. నిత్యం విధి నిర్వహణలో ఎన్నో పనులతో తీరిక లేకున్న ఎంతో శ్రద్ధతో యోగా తరగతులకు కలెక్టర్ రావడం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. సమాజం గర్వించే విధం గా బాలాజీ ని తీర్చి దిద్దిన కలెక్టర్ తల్లి తండ్రుల ను సభ్యుల హర్ష ధ్వానాలు మధ్య యోగా గురువులు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో యోగా గురువులు ఘంటసాల గురునాధబాబు, మహాలక్ష్మి, పల్లపోతు కృష్ణ, మద్దాలీ చింతయ్య, యోగ సభ్యులు సమాచార శాఖ డిడి ఎం వెంకటేశ్వర ప్రసాద్, రేఖా రంజిత, రాజకుమారి, మృత్యుంజయుడు, యారా జగన్ మోహన్ రావు, వడ్డి శ్రీనివాస్, ఆర్ డి ప్రసాద్, సురేష్, పరమాత్మ, తబిత, తమ్మన సూర్య నారాయణ, మాటూరి విజయ భాస్కర్, అంకెం జితేంద్ర, పట్నాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎరువులు పంపిణీ పై జిల్లా కలెక్టర్ తో వీడియో కాన్ఫరెన్స్.



**మచిలీపట్నం మే 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లాలోని రైతులకు సజావుగా యూరియా పంపిణీ చేయుటకు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.గురువారం ఉదయం న్యూ ఢిల్లీ నుండి కేంద్ర డిజిటల్ వ్యవసాయం అదనపు కార్యదర్శి డాక్టర్ ప్రమోద్ కుమార్ రైతులకు ఎరువుల పంపిణీ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.జిల్లా నుండి జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ ఎం నవీన్ తో కలిసి నగరంలోని వారి చాంబర్ నుండి పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వ్యవసాయ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని రైతు సేవ కేంద్రాల వద్ద గాని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల వద్ద గాని రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రణాళిక బద్ధంగా యూరియా పంపిణీకి ఏర్పాట్లు ముమ్మరం చేయాలన్నారు.గ్రామ వ్యవసాయ సహాయకుల స్థాయిలో ధ్రువీకరణ వచ్చే విధంగా వ్యవసాయ కమిషనర్ కు లేఖ సిద్ధం చేయాలన్నారు. జిల్లాలోని రైతులకు అవసరమైనంత యూరియాను దశలవారీగా పంపేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. కృష్ణా జిల్లాకు కేంద్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా ప్రత్యేకంగా రూపొందించిన యాప్ వచ్చిన వెంటనే యూరియా పంపిణీ సజావుగా జరుగుతుందా లేదా ముందుగానే పరీక్షించాలన్నారు. ఈ యాప్ ద్వారా రైతులు ముందుగానే వారికి కావలసిన యూరియా గురించి బుకింగ్ చేసుకోవచ్చన్నారు.యూరియా బుకింగ్ విధానం పై రైతులకు సరైన అవగాహన కలిగించాల్సి ఉందన్నారు.అవసరమైన పక్షంలో యూరియా పంపిణీకి ప్రత్యేకంగా ఒక కార్డును కూడా సిద్ధం చేయాల్సి ఉంటుందన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, మార్క్ఫెడ్ డిఎం మురళీ కిషోర్, వ్యవసాయ శాఖ డిడి నాగభూషణరావు, ఏవో శాంత పాల్గొన్నారు.

## వాగ్దేవి మహిళా కళాశాల విద్యార్థినుల సంచలన విజయాలు










**జగ్గయ్యపేట మే 21 (వార్తప్రభ)**కృష్ణా యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ ద్వితీయ సంవత్సరం నాలుగో సెమిస్టర్ ఫలితాలలో వాగ్దేవి మహిళా కళాశాల విద్యార్థినులు సంచలన విజయాన్ని నమోదు చేశారు. డిగ్రీ అన్ని గ్రూపుల్లో పట్టణ స్థాయిలో అత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని సాధించి కళాశాల మరోసారి తన ప్రతిభను చాటుకుంది.బీఎస్సీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కంప్యూటర్స్ విభాగంలో హాల్ టికెట్ నెంబర్ వై243224013 – శ్రీ గౌరీ 850 మార్కులకు గాను 833 మార్కులు సాధించి యూనివర్సిటీ టాపర్‌గా మరియు టౌన్ ఫస్ట్‌గా నిలిచింది.బీఎస్సీ మైక్రోబయాలజీ విభాగంలో హాల్ టికెట్ నెంబర్ వై243224065 త్రినశ 850 మార్కులకు గాను 732 మార్కులు సాధించి టౌన్ ఫస్ట్ స్థానాన్ని కైవసం చేసుకుంది.బీఎస్సీ ఫుడ్ టెక్నాలజీ విభాగంలో హాల్ టికెట్ నెంబర్ వై243224049 గీతిక 850 మార్కులకు గాను 779 మార్కులు సాధించి టౌన్ ఫస్ట్గా నిలిచింది.బీకాం కంప్యూటర్స్ విభాగంలో హాల్ టికెట్ నెంబర్ వై247224040 సుప్రియ 750 మార్కులకు గాను 676 మార్కులు సాధించి టౌన్ ఫస్ట్ను సాధించింది.అలాగే బీఎస్సీ మ్యాథ్స్ విభాగంలో శ్రీ గౌరీ, అనూష, ప్రణీత, విజయలక్ష్మి, వాసవి, మమత, సత్య ప్రశాంతి, రోజా, ఇషిత తదితర పది మంది విద్యార్థినులు 100కు 100 మార్కులు సాధించి యూనివర్సిటీ గోల్డ్ మెడల్‌కు అర్హత పొందారు.బీఎస్సీ కంప్యూటర్స్ విభాగంలో పైథాన్ సబ్జెక్టులో స్వాతి, కటకం శిరీష, శ్రీ గౌరీ, గుమ్మా శిరీష, మమత, ఇషిత, మహితలు 100కు 100 మార్కులు సాధించి యూనివర్సిటీ గోల్డ్ మెడల్‌కు అర్హత సాధించారు.ఈ ఫలితాల్లో బీఎస్సీ విభాగంలో 80 శాతం ఉత్తీర్ణత, బీకాం విభాగంలో 82 శాతం ఉత్తీర్ణత సాధించి వాగ్దేవి మహిళా కళాశాల పట్టణంలో అగ్రగామిగా నిలిచింది.ఈ అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్, కరస్పాండెంట్ బుస్సా సరిత మరియు అధ్యాపక బృందం అభినందించారు.

## శ్రీ జ్ఞానసాయికి విశేషాభిషేకాలు



**గుడ్లవల్లేరు: మే 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మండలంలోని అంగ లూరు శ్రీ జ్ఞాన సాయి మందిరంలో స్వామి వారికి గురు వారం ఆ మందిర ప్రధాన నిర్వాహకులు యలమంచిలి నాగ మోహన్, లక్ష్మీకు మారి దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. సాయికి వేకువజామునే వేద పండితులు విశేషాభిషేకాలను నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ, ప్రసాదాలను స్వీకరించారు. అంగలూరు శ్రీ షిరిడీ సాయి సేవా సంఘ ఆధ్వర్యాన సాయి భక్తులు స్వామివారి గీతాలాపనలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో మందిర నిర్వాహకులు దుగ్గిరాల ఆంజనేయ ప్రసాద్, నాగవల్లీ, తిపిర్నేని రాజా తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నేరు కరకట్ట మరమ్మత్తు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**జగ్గయ్యపేట మే 21 (వార్తప్రభ)** నియోజకవర్గంలోని వత్సవాయి మండలం, పోలంపల్లి గ్రామంలో 2024లో వచ్చిన వరదల కారణంగా దెబ్బతిన్న మున్నేరు కరకట్ట మరమ్మత్తు పనులను గురువారం శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) రైతు సంఘం నాయకులు మరియు స్థానిక నేతలతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ మున్నేరు కరకట్ట దెబ్బతినడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, రైతుల పంటలు మరియు గ్రామ ప్రజల భద్రత దృష్ట్యా కరకట్ట మరమ్మత్తు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గ అభివృద్ధి మరియు రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, మున్నేరు డ్యామ్ చైర్మన్ పొన్నం బాలాజీ, మన్నె భాస్కరరావు, పెంటేల శ్రీనివాసరావు, వంకాయలపాటి బ్రహ్మం ,శ్రీను, దారెల్లి చిరంజీవి, మాదుగుల సురేష్ మరియు రైతు సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాలువలో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం



**సంగం మే 21 (వార్తప్రభ ప్రతినిధి)** మండలంలోని చెన్నవరప్పాడు కావలి కాలువ వద్ద మోటార్ మరమ్మతులు చేస్తూ ప్రమాదవశాత్తు కాలువలో పడి గల్లంతైన పావళ్ల మాల్యాద్రి (45) మృతదేహం బుధవారం లభ్యమైంది. గ్రామానికి చెందిన మాల్యాద్రి మోటార్ మరమ్మతులు ఎలక్ట్రిక్ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. మంగళవారం గ్రామ సమీపంలోని కాలువ వద్ద మోటార్ మరమ్మతులు చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలువలో పడి గల్లంతయ్యాడు. సమాచారం అందుకున్న గ్రామస్తులు పోలీసులు మంగళవారం రాత్రి వరకు గాలించినా ఆచూకీ లభించలేదు. బుధవారం కాలువలో నీటి ప్రవాహాన్ని తగ్గించి మరోసారి గాలింపు చేపట్టగా మాల్యాద్రి మృతదేహం బయటపడింది. అనంతరం పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.ఈ ఘటనపై సంగం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు

**ఎన్డీఏ కార్యాలయంలో రెండో రోజు ప్రజా దర్బార్ కు విశేష స్పందన**



**విజయవాడ పశ్చిమ మే 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కూటమి నేతలతో కలిసి వినతులు స్వీకరించిన కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో ప్రారంభించిన ప్రజా దర్బార్ కు విశేష స్పందన లభిస్తోంది ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, మాజీ కార్పొరేటర్లు మహాదేవు అప్పాజీరావు, అత్తలూరి ఆదిలక్ష్మి పెదబాబు, టీడీపీ పశ్చిమ బీసీ సెల్ అధ్యక్షులు ముదిరాజ్ శివాజీ, బీజేపీ సీనియర్ నాయకులు వడ్లాని మాధవరావు, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా సెక్రటరీ పిళ్ళ శ్రీనివాసరావు, 39 వ డివిజన్ జనసేన అధ్యక్షుడు ఏలూరు సాయి శరత్, 54 వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు తారిక్ అజీజ్, తెలుగు యువత నాయకులు దాడి మురళి, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు... ప్రజాదర్బార్ లో వచ్చిన అర్జీలను పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరితగతిన సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని మాజీ కార్పొరేటర్లు మహాదేవు అప్పాజీరావు, అత్తలూరి ఆదిలక్ష్మి పెదబాబు తెలిపారు.. కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగకరమన్నారు ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో బుధవారం నుంచి ఎన్డీఏ కార్యాలయంలో ప్రారంభమైన ప్రజా దర్బార్ నిరంతరం కొనసాగుతుందని పశ్చిమ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కోరారు. కార్యక్రమంలో ట్యాప్ ఇన్స్పెక్టర్ పీ శ్రీనివాస్, టీడీపీ నేతలు ముజఫర్ బేగ్ , ఎస్ డి అలీ, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు..

## మహిళలను ఆర్థికవేత్తలుగా చూడాలన్నదే ముఖ్యమంత్రి సంకల్పం

**మెప్మా లోన్ ద్వారా ఏర్పాటు చేసిన పిండి మర దుకాణం ప్రారంభించిన సీతారామయ్య, చిట్టిబాబు**



**ఇబ్రహీంపట్నం, మే 21(వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి మున్సి పాలిటీ పరిధిలో ని ఇందిరా నగర్ వద్ద మెప్మా సభ్యురాలు పుష్ప ప్రభుత్వ సంస్థ మెప్మా ద్వారా లోన్ తీసుకొని 2 లక్షల 20 వేల రూపాయలతో పిండి మర దుకాణం ఏర్పాటు చేశారు. గురువారం నాడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, గారు కొండపల్లి మున్సిపల్ పార్టీ అధ్యక్షులు కరిమికొండ బాలాజీ గారు కౌన్సిలర్ వెంకయ్య, మెప్మా పీడీ శ్రీధర్ స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.ఈ సందర్భంగా జంపాల సీతారామయ్య గారి మాట్లాడుతూ ప్రతి మహిళా ఆర్థిక ఎదగాలని కోరారు. ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు సహకారం అందిస్తుందని... అవకాశాలను వాటిని ప్రతి ఒక్కరు అందిపుచ్చుకోవాలని తెలిపారు. ఎవరికి వారు స్వయంగా ఎదిగేందుకు ప్రయత్నాలు సూచించారు. అందుకు తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు.

## ముత్యాల్లాంటి మాటలు



తప్పరాదు న్యాయము
ఎంతటి వారైననూ
వీడరాదు ధర్మము
చూపితే పిరికితనము
అసాధ్యం విజయము
బద్ధకముతో స్నేహము
చేస్తే వినాశనము
మంచి వారి మాటలు
అభివృద్ధికి బాటలు
ఆలకిస్తే గనుక
బాగు పడును బ్రతుకులు
మితిమీరిన స్వార్థము
కలుగజేయు నష్టము
తగ్గించుకుంటేనే
అమితమైన లాభము
ఎటువంటి స్థితిలోనూ

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

## దళితుల అభివృద్ధికి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేసిన అన్యాయం దళిత ప్రగతికి అడ్డుకట్ట

- శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**జగ్గయ్యపేట మే 21 (వార్తప్రభ)**పట్టణంలోని ది కృష్ణ ఫార్మర్స్ అసోసియేషన్ బిల్డింగ్ నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ రాష్ట్రంలో దళితుల అభివృద్ధికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాల్సిన ప్రభుత్వం, జగన్ మోహన్ రెడ్డి పాలనలో దళిత సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. దళితుల కోసం కేటాయించిన నిధులను ఇతర అవసరాలకు మళ్లించడం, సబ్ ప్లాన్ నిధులను దుర్వినియోగం చేయడం, సంక్షేమ పథకాలను నిలిపివేయడం వల్ల దళిత వర్గాలు తీవ్రంగా నష్టపోయాయని పేర్కొన్నారు.టీడీపీ హయాంలో అమలైన దళిత డ్రైవర్ సబ్సిడీ, విదేశీ విద్య, స్వయం ఉపాధి వంటి పథకాలు జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం రద్దు చేయడంతో వేలాది మంది యువత అవకాశాలు కోల్పోయారని తెలిపారు. అలాగే దళితులపై దాడులు, వివక్ష ఘటనలు పెరిగినా ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.దళితులకు కేటాయించిన వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు ఆగిపోయాయని, దళిత యువత ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయని అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విదేశీ విద్య పథకం, దళిత కార్పొరేషన్ రుణాలు, భూముల పంపిణీ వంటి అంశాల్లో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు.రాష్ట్ర అభివృద్ధి అంటే దళితుల అభివృద్ధి కూడా సమానంగా ఉండాలని, దళితుల హక్కులు, ఆత్మగౌరవం కాపాడే విధానాలు అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో టౌన్ పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, వడ్లమూడి రాంబాబు, కట్టా వెంకట నరసింహారావు, అలాగే నాయకులు యానాల గోపీచంద్, మైనేని రాధాకృష్ణ, కొఠారు సత్యనారాయణ ప్రసాద్, జిల్లేపల్లి సుధీర్ బాబు, దూళిపాల లక్ష్మణరావు, మల్లెల కొండయ్య, తాళ్లూరు వెంకటేశ్వర్లు, అడుసుమిల్లి ప్రభాకర్, గుమ్మ వెంకటేష్, అయిలపోగు వెంకటేశ్వర్లు, కసుకుర్తి శ్రీనివాసరావు, చావా నాగేశ్వరరావు, పల్లెబోయిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ నిర్మాణంలో సీనియర్ సిటీజన్ల అనుభవం, స్వచ్ఛంద సంస్థల పాత్ర అనన్యం

ప్రముఖ సామాజికవేత్త కర్లపాటి



**జగ్గయ్యపేట మే 21(వార్తప్రభ)**సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడానికి స్వచ్ఛంద సేవా సంస్థల భాగస్వామ్యంతో పాటు, అనుభవజ్ఞులైన సీనియర్ సిటీజన్ల మార్గదర్శకత్వం ఆవశ్యకమని ప్రముఖ సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.బుధవారం సాయంత్రం 7:00 గంటలకు ఎన్టీఆర్ జిల్లా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సమావేశ మందిరంలో ఆ సంస్థ అధ్యక్షులు వేమూరి బాబురావు అధ్యక్షతన జరిగిన ప్రత్యేక సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని ప్రసంగించారు. వృద్ధాప్యం అనేది విశ్రాంతికి మాత్రమే పరిమితం కాకూడదని, సీనియర్ సిటీజన్ల విలువై న నైపుణ్యాలు, దశాబ్దాల జీవిత అనుభవం సమాజ ప్రగతికి, ముఖ్యంగా స్వచ్ఛంద సంస్థల సేవా కార్యక్రమాలకు దిక్సూచిగా మారాలన్నారు. హాజరైన వారిని భాగస్వామ్యం చేస్తూ సాగిన ప్రసంగం సభికులను ఎంతగానో ఆకట్టుకుంది.

**రూ. 5,000 విరాళం అందజేత** సేవా స్ఫూర్తిని మరింత ముందుకు తీసుకెళ్లేలా, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ నిర్వహిస్తున్న కార్యక్రమాలకు మద్దతుగా కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ తరపున రూ. 5,000/- (ఐదు వేల రూపాయలు) నగదును అసోసియేషన్ ప్రతినిధులకు వితరణగా అందజేశారు. ఈ విరాళాన్ని స్వీకరించిన అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మరియు సభ్యులు వారి ఉదారతకు, సమాజ సేవ పట్ల వారికకున్న నిబద్ధతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సంస్థ కార్యదర్శి మోత్కూరు వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేయగాఈ కార్యక్రమంలో అసోసియేషన్ కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల ప్రతినిధులు మరియు సీనియర్ సిటీజన్లు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జీవవైవిద్యం




పచ్చని చెట్లు
పారే సెలయేళ్ళు
పక్షుల కిలకిలా రావాలు
పూల సుగంధ పరిమళాలు
సింహ గర్జనలు
పులి గాండ్రింపులు
లేడి పరుగులు
నెమలి నాట్యాలు
పుట్టల్లో పాముల బుస బుసలు
మడుగుల్లో కప్పల బెకబెకలు
అన్నీ ఉండాల్సిన చోటుంటేనే
భువికి ముద్దు
ప్రకృతిలో ఏ
ఒక్కటి అంతరించినా
మన బతుకే కష్టం
భవితకు అంతా నష్టం
జీవనమార్గం అస్తవ్యస్థం
జగతి శూన్యం కాకూడదు
ప్రకృతితో చెలిమి చేద్దాం
జీవ వైవిధ్యానికి
రక్షణ కవచమౌదాం
జీవ వైవిద్య సమతుల్యానికి
నడుం బిగిద్దాం!

-కొల్లాబత్తుల సూర్య కుమార్.

(మే 22 - అంతర్జాతీయ జీవ వైవిద్య దినోత్సవం సందర్భంగా....)

# కాంగ్రెస్ జెండా నీడలో అర్ధశతాబ్ది ప్రస్థానం!!

● గుమ్మడి కుమారస్వామి - అంకితభావానికి మారుపేరు ● గుర్తింపు లేని కరుడుగట్టిన కాంగ్రెస్ యోధుడు ● పదవుల కంటే పార్టీనే నమ్ముకున్న నేత ● ప్రజా పాలనలో అర్హుడికి చోటు కల్పించాలని డిమాండ్ ● నిబద్ధతకు నిలువుటద్దం, కార్మిక పక్షపాతి, ఎమ్మెల్యేగా పోరాట పటిమ ● దటీజ్ జీకే పొలిటికల్ ఎథిక్స్







**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 21 (వార్తాప్రభ ప్రతినిధి)** రాజకీయాల్లో నాయకులు వస్తుంటారు, పోతుంటారు. కానీ, గాలివాటుకు కొట్టుకుపోని వ్యక్తిత్వం, పార్టీ కష్టసుఖాల్లో తోడుగా నిలిచే "నిబద్ధత" ఉన్న నాయకులు కొందరే ఉంటారు. అటువంటి అరుదైన నాయకులలో ఒకరు గుమ్మడి కుమారస్వామి. కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రాణంగా భావిస్తూ, ఆ గూటిలోనే సుదీర్ఘంగా 50 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న ఆయన, నేటి తరానికి ఒక నిలువుటద్దం. నిరంతరం జనం కోసం.. పోరాటాల బాటలో..అప్పట్లో కాంగ్రెస్ అంటేనే ఒక భావోద్వేగం. ఆ భావోద్వేగాన్ని తన రక్తంలో కలిపేసుకున్న కుమారస్వామి, ఏనాడూ పదవుల కోసం పాకులాడలేదు. కార్మిక లోకం పక్షాన నిలిచే ఐఎన్టియుసి నాయకుడిగా ఆయన చేసిన సేవలు అజరామరం. అణగారిన వర్గాల గొంతుకై, కార్మికుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలు ఎందరో నాయకులకు స్ఫూర్తిదాయకం.ఎమ్మెల్యేగా పోటీ చేసిన సమయంలో ప్రజల నుండి ఆయనకు లభించిన ఆదరణే ఆయన నిజమైన సంపద. గెలుపోటములతో సంబంధం లేకుండా, పార్టీ ఇచ్చిన బాధ్యతను శిరసావహించి, క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంలో ఆయన పోషించిన పాత్ర వెలకట్టలేనిది.

**అభిమానుల, కార్యకర్తల ఆవేదన.. ఆకాంక్ష** "కష్టకాలంలో పార్టీని నమ్ముకున్న నాయకులకు అన్యాయం జరగకూడదు" అనేది ఇప్పుడు ప్రతి కార్యకర్త నోట వినిపిస్తున్న మాట. నేడు పార్టీ అధికారంలో ఉన్న తరుణంలో, కేబినెట్ స్థాయి నామినేటెడ్ పదవుల కేటాయింపు విషయంలో కుమారస్వామి వంటి కరుడుగట్టిన కాంగ్రెస్ వాదికి తగిన గుర్తింపు దక్కాలన్నది పార్టీ శ్రేణులందరి ఏకైక డిమాండ్. పదవులు రానివ్వండి, పోనివ్వండి.. కానీ పార్టీ కోసం జీవితాన్ని ధారపోసిన వ్యక్తికి సముచిత గౌరవం దక్కడం అంటే, అది కాంగ్రెస్ పార్టీ తన నాయకులను గౌరవించుకోవడమే. కుమారస్వామి పదవిని కోరుకుంటున్నారా? లేదా పార్టీ ఆయన్ని గుర్తించాలని కార్యకర్తలు కోరుకుంటున్నారా? అంటే, ఇది పదవి కంటే ఆయనకు దక్కాల్సిన 'గుర్తింపు' మరియు 'గౌరవం' అనేదే సమాధానం. గుమ్మడి కుమారస్వామి కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదు, ఆయన ఒక చరిత్ర. కాంగ్రెస్ పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు వెన్నుదన్నుగా నిలిచిన ఇలాంటి సీనియర్ నేతలకు అధిష్టానం సముచిత స్థానం కల్పించడం ద్వారా, కార్యకర్తలలో నూతన ఉత్తేజాన్ని నింపినట్లు అవుతుంది. అర్హత ఉన్న వారికి, అనుభవం ఉన్న వారికి, పార్టీని నమ్ముకున్న వారికి పదవులు వరించినప్పుడే ప్రజాస్వామ్యానికి, ఆ పార్టీకి గౌరవం. కుమారస్వామి వంటి యోధులకు పదవి వస్తే, అది కేవలం ఒక పదవి మాత్రమే కాదు..నిబద్ధతకు దక్కిన పట్టాభిషేకం.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం 2026

## విచక్షణతో కూడిన వినియోగం- స్థిరమైన భవిష్యత్తు

ప్రపంచం 2026 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్న ఈ తరుణంలో, మానవాళి నాగరికత ఒక కీలకమైన మలుపులో నిలిచి ఉంది. మనం అద్భుతమైన సాంకేతిక, భౌతిక పురోగతి సాధించిన కాలంలో జీవిస్తున్నాం. అయినప్పటికీ, జీవనశైలి లోపాలు, పెరుగుతున్న మానసిక ఒత్తిడి, పర్యావరణ క్షీణత, అస్థిరమైన జీవన విధానాలు లాంటి సవాళ్లనూ ఎదుర్కొంటున్నాం. ఈ సంక్షోభాలన్నిం టికీ మూలకారణం - విచక్షణ రాహిత్యం, మితిమీరిన వినియోగమే. సహజ వనరులను విచ్చలవిడిగా వాడుకోవడం నుంచి డిజిటల్ వ్యసనాలు, అస్తవ్యస్తమైన జీవనశైలి వరకు, నేటి ఆధునిక సమాజాలు సమతుల్యతను కోల్పోతూ క్రమంగా దూరమవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో, యోగా కేవలం ఒక ప్రాచీన ఆరోగ్య సాధనగా మాత్రమే కాదు, బాధ్యతాయుతమైన జీవన విధానానికి శాశ్వత మార్గదర్శిగా నిలుస్తుంది. యోగా మానవాళికి స్వీయ-నియంత్రణ, సంయమనం, స్పృహతో కూడిన నిర్ణయాలు తీసుకునే శక్తివంతమైన మార్గాన్ని అందిస్తుంది. ఇది మనలో, మన చుట్టూ ఉన్న ప్రపంచంతో ఎలా సామరస్యాన్ని సాధించాలో నేర్పుతుంది.

**విచక్షణతో కూడినే వినియోగం కోసం పిలుపు**అపరిమిత వినియోగం అనే ఈ ప్రపంచ సవాలును ఎదుర్కొనేందుకు, గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ తమ దూరదృష్టితో 'మిషన్ లైఫ్' ద్వారా అద్భుతమైన దిశా నిర్దేశం చేశారు. COP26 సదస్సులో ప్రధానమంత్రి మాట్లాడుతూ.. "ఈ రోజు మనకు కావలసింది విచక్షణ రహితంగా, వినాశకరంగా వస్తువులను వినియోగించడం కాదు; ఆలోచనాత్మకంగా, స్పృహతో కూడిన వినియోగం మాత్రమే" అంటూ యోగ తత్వశాస్త్రంతో ముడిపడిన ముఖ్య విషయాన్ని వివరించారు. ఇటీవలి కాలంలో ప్రపంచ ఆర్థిక అనిశ్చితులు, సరఫరా గొలుసు అంతరాయాల నేపథ్యంలో, ప్రధానమంత్రి ఈ పిలుపును ప్రతి ఒక్కరి రోజువారీ పౌర బాధ్యతగా మార్చారు. ఇంధనాన్ని ఆదా చేయడం, అనవసరమైన విద్యుత్ వాడకాన్ని తగ్గించడం, అవసరం లేని ఖర్చులను పునరాలోచించుకోవడం ద్వారా ప్రతి ఒక్కరూ తమ వినియోగాన్ని తగ్గించుకోవాలని ఆయన కోరారు. ఈ పిలుపు ఏదో కొరత ఉందనే భావనతో చేసినది కాదు; ఇది దేశ బాధ్యత, స్థిరత్వం, సామూహిక స్థితిస్థాపకత కోసం వ్యూహాత్మకంగా, నైతికంగా చేసిన పిలుపు. ఆయన గుర్తుచేసినట్లుగా, "చిన్న , పెద్ద ప్రయత్నాలు ప్రతి ఒక్కటీ ముఖ్యమైనవే; ప్రతి చిన్న చుక్కే.. కుండను నింపేది". ఈ ఆలోచనలు యోగా ప్రాథమిక సూత్రాలతో పూర్తిగా ముడిపడి ఉన్నాయి. యోగ తత్వశాస్త్రం 'అపరిగ్రహం' (అనవసరమైన వస్తువులను కూడబెట్టకపోవడం), 'సంతోషం' (మనకు నిజంగా అవసరమైన వాటితో తృప్తి చెందడం) గురించి చెప్తుంది. ఈ సూత్రాలు కలిసి, మనుషులను బలవంతపు వినియోగం నుండి స్పృహతో కూడిన జీవనం వైపు నడిపిస్తాయి. యోగా మనల్ని కేవలం వస్తువులను అనుభవించే వినియోగ దారులుగా కాకుండా, ఈ భూమిని కాపాడే బాధ్యతాయుతమైన రక్షకులుగా మారుస్తుంది.

**పర్యావరణ సామరస్యానికి యోగా ఒక సాధనం** మానవుల అవసరాలను తీర్చడానికి ఈ భూమిపై తగినన్ని వనరులు ఉన్నాయి, కానీ మనుషుల అపరిమితమైన అత్యాశను తీర్చడానికి మాత్రం సరిపోవు. ప్రకృతితో మనకున్న బంధాన్ని మరింత బలోపేతం చేయడం ద్వారా యోగా మనలో ఈ అవగాహనను తిరిగి నింపుతుంది. మనం పీల్చే గాలి, తినే ఆహారం, మనం కోరుకునే స్థిరత్వం అన్నీ ఒకే పర్యావరణ వ్యవస్థలో భాగమే. యోగా సాధన క్రమంగా మన ప్రవర్తనను లోపలి నుంచి మారుస్తుంది. ఇది మానసిక అశాంతిని తగ్గిస్తుంది, తొందరపాటు నిర్ణయాలను అరికడుతుంది, స్వీయ-క్రమశిక్షణను పెంచుతుంది. క్షణికానందం, విపరీతమైన వినియోగ సంస్కృతితో నడుస్తున్న నేటి ప్రపంచంలో, నిజమైన అవసరానికి, అంతులేని కోరికకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని గుర్తించే మానసిక స్పష్టతను యోగా మనకు ఇస్తుంది. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, ఆయుష్ మంత్రిత్వ శాఖలతో ముడిపడి ఉన్న మంత్రిగా, అంటువ్యాధులు కాని దీర్ఘకాలిక వ్యాధుల నివారణకు యోగా ఒక అద్భుతమైన ప్రజారోగ్య సాధనంగా ఎలా ఉపయోగపడుతుందో నేను ప్రతిరోజూ చూస్తున్నాను. శారీరక శ్రమ, మానసిక సమతుల్యత, క్రమశిక్షణతో కూడిన జీవనాన్ని అలవాటు చేయడం ద్వారా, యోగా అనేది అనారోగ్యకరమైన అలవాట్లను, విపరీతమైన వైద్య చికిత్సలపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. యోగ జీవనశైలి సహజంగానే సరళత, సంయమనం, సమతుల్య ఆహారం, వ్యర్థాల తగ్గింపు, వనరుల సద్వినియోగాన్ని ప్రోత్సహిస్తుంది --- పర్యావరణ స్థిరత్వానికి సరిగ్గా ఇలాంటి ప్రవర్తనా మార్పులే అవసరం. అందువల్ల, యోగా అనేది కేవలం వ్యక్తిగత ఆరోగ్య మార్గం మాత్రమే కాదు; ఇది పర్యావరణ బాధ్యతకు ఒక ఆచరణాత్మకమైన మార్గదర్శి కూడా.

**ప్రపంచ ఆరోగ్య రంగంలో భారతదేశ నాయకత్వం** నేడు, యోగా అనేది ప్రపంచానికి భారత్ అందించిన అత్యంత ప్రభావవంతమైన కానుకలలో ఒకటిగా ఎదిగింది --- ఇది ఆరోగ్యం, సామరస్యం, సామూహిక శ్రేయస్సుకు ఒక శక్తివంతమైన నిదర్శనం. ఒకప్పుడు ప్రాచీన నాగరికత పద్ధతిగా ప్రారంభమైనది, నేడు భౌగోళిక, రాజకీయ, భాషా, సాంస్కృతిక సరిహద్దులను దాటి ఒక ప్రపంచ ఉద్యమంగా మారింది. ప్రతి సంవత్సరం, వివిధ ఖండాల్లోని లక్షలాది మంది ప్రజలు కేవలం ఆసనాలు వేయడానికి మాత్రమే కాకుండా, మరింత ఆరోగ్యకరమైన, సమతుల్యమైన, స్థిరమైన జీవితాన్ని గడపాలనే సామూహిక ఆకాంక్షతో యోగా వేడుకల్లో పాల్గొంటున్నారు. యోగా అనేది వ్యాధుల నివారణ ఆరోగ్య సంరక్షణ, మానసిక శ్రేయస్సు, విచక్షణతో కూడిన జీవన విధానానికి సంబంధించిన ఒక విశ్వవ్యాప్త భాషగా అవతరించింది. యోగా ద్వారా, భారతదేశం ప్రపంచానికి సంపూర్ణ ఆరోగ్యం కోసం ఒక స్వేచ్ఛాయుతమైన, అందరినీ కలుపుపోయే మార్గాన్ని అందించింది ఇది ఆధునిక కాలపు ఆందోళన లను కాలాతీత జ్ఞానంతో పరిష్కరిస్తుంది. IDY 2026 లోతైన ప్రాముఖ్యత ఇదే. యోగా ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది జీవితాలను స్పృశిస్తుంది కాబట్టి, ఇది పెద్ద ఎత్తున ప్రజల ప్రవర్తనలో మార్పు తీసుకురావడానికి ఒక అద్భుతమైన వేదికను అందిస్తుంది. స్థిరత్వం, సంయమనం, స్పృహతో కూడిన జీవన సందేశాలు యోగా యొక్క సామూహిక స్ఫూర్తి ద్వారా మరింత దూరం ప్రయాణించి, ప్రజల మనస్సుల్లో బలంగా నాటుకుపోతాయి.

**IDY 2026 కోసం ఒక సామూహిక సంకల్పం** నిజమైన శ్రేయస్సు అనేది ఒంటరిగా సాధ్యం కాదు. మానవ ఆరోగ్యం, సమాజ శ్రేయస్సు, భూమి ఆరోగ్యం అన్నీ ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి. వాతావరణ మార్పులు, జీవనశైలి వ్యాధులు, పర్యావరణ క్షీణత వంటి సవాళ్లను ఎదుర్కోవడానికి కేవలం ప్రభుత్వ విధానాలు మాత్రమే సరిపోవు, ప్రజల ప్రవర్తనలో మార్పు కూడా అవసరం. ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా, మన నిబద్ధత కేవలం యోగా మ్యాట్‌కే పరిమితం కాకూడదు. యోగాను కేవలం రోజువారీ సాధనగా కాకుండా, విచక్షణతో కూడిన వినియోగం, అంతర్గత క్రమశిక్షణ, పర్యావరణ బాధ్యతను పెంపొందించే ఒక జీవన విధానంగా మనం స్వీకరిద్దాం. స్పృహతో కూడిన జీవనం కోసం ప్రధానమంత్రి ఇచ్చిన పిలుపును మనమంతా అందుకుందాం. కేవలం మనం ఎంత వినియోగిస్తున్నాం అనేదానితో కాకుండా, ఎంత బాధ్యతాయుతంగా జీవిస్తున్నాం అనేదానితో ప్రగతిని కొలిచే భవిష్యత్తును నిర్మిద్దాం. మన అంతర్గత వాతావరణాన్ని మార్చుకోవడం ద్వారా, మనమందరం కలిసి మన భూమి బాధ్యతను, బాహ్య వాతావరణాన్ని కాపాడుకుందాం.



-రచయిత:
శ్రీ ప్రతాపరావు జాదవ్,
కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ (స్వతంత్ర బాధ్యత) మరియు ఆరోగ్య, కు టుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి,
న్యూ ఢిల్లీ

## రెడ్డిగూడెంలో ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు



**రెడ్డిగూడెం మే 21 :(వార్తా ప్రభ ప్రతినిధి):**యువత హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న నటుడు,ప్రజల అభిమానాన్ని అపారంగా పొందిన జూనియర్ ఎన్టీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా రెడ్డిగూడెంలో నిర్వహించిన పలు సేవా కార్యక్రమాల్లో ఎన్టీఆర్ జిల్లా,తెలుగు యువత ఉపాధ్యక్షులు, పైడిమర్ల.కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూజూనియర్ ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా అభిమానులు నిర్వహించిన పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందనీ,మొక్కలు నాటడం,మజ్జిగ పంపిణీ వంటి కార్యక్రమాల ద్వారా సమాజానికి సేవ చేయడం నిజమైన అభిమానం అని మరోసారి నిరూపించారని,వ్యక్తిని అభిమానించడం మాత్రమే కాదు ఆయన పుట్టినరోజును సమాజానికి ఉపయోగపడే విధంగాజరుపుకోవడం గొప్ప విషయమని,ఇలాంటి సేవా కార్యక్రమాలు యువతలో సామాజిక బాధ్యతను పెంచుతాయని అన్నారు.

# కూటమిలో చిచ్చు పెట్టేందుకు జగన్ పన్నాగం

- పేటీఎం బ్యాచ్ కు డబ్బులిచ్చి పవన్ పై అసత్య ఆరోపణలు
- జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల రామమోహనరావు ఆగ్రహం



**ఇబ్రహీంపట్నం, మే 21 (వార్తా ప్రభ ప్రతినిధి):** రాబోయే ఎన్నికల్లో ఈ ప్రభుత్వాన్ని ఓడించడం సాధ్యం కాదని భావించి కూటమిలో చిచ్చు పెట్టాలని, విచ్ఛిన్నం చేయాలని వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ఆడుతున్న పన్నాగంలో భాగంగానే పవన్ కళ్యాణ్ పై అసత్య ఆరోపణలు చేయిస్తున్నారని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మైలవరం నియోజకవర్గ ఇన్ చార్జి అక్కల రామమోహనరావు (గాంధీ) ఆరోపించారు. కొండపల్లి పట్టణంలోని ఆయన నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను చూసి వైసీపీ నాయకులు, కోవర్టులు, వైసీపీ ముసుగులో ఉన్న ప్రొఫెసర్ నాగేశ్వర్, కె.ఎస్.ప్రసాద్ వంటి వారు భయపడుతున్నారన్నారు. ఇటీవల మాజీ మంత్రులు రోజా, పేర్ని నాని, వైసీపీ పేటీఎం బ్యాచ్ అయిన ప్రొఫెసర్ నాగేశ్వర్, కె.ఎస్.ఎస్.ప్రసాద్ లకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి డబ్బులిచ్చి పవన్ కళ్యాణ్ పై బురద చల్లిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నేతలు మాట్లాడితే ప్రజల్లోకి చొచ్చుకెళ్లడం లేదని, ప్రజలు విశ్వసించడం లేదని, నమ్మడం లేదని నాగేశ్వర్, ప్రసాద్ లతో మాట్లాడించినట్లు వైసీపీ హై లెవెల్ కోర్ కమిటీ సభ్యుల ద్వారా తమకు సమాచారం అందుతుందని స్పష్టం చేశారు. జగన్మోహన్ రెడ్డి బెంగళూరులో కూర్చుని కేంద్రంతో పాటు, టీడీపీ, జనసేన మధ్య విభేదాలు సృష్టించాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అందులో భాగంగానే ప్రొఫెసర్ నాగేశ్వర్ ను ఆయుధంగా, బ్రోకర్లుగా తయారు చేసి అసత్య ఆరోపణలు చేయిస్తున్నారని మండిపడ్డారు. జనసేన పార్టీలో క్షేత్ర స్థాయి నుంచి పై స్థాయి వరకు ప్రొఫెసర్ నాగేశ్వర్ అంటే అందరికీ గౌరవం ఉందన్నారు. అయితే అర్థం పర్థం లేని, సాక్ష్యాలు లేని నిరాధారమైన ఆరోపణలతో ఆయన ఆ గౌరవాన్ని కోల్పోయి, స్థాయిని దిగజార్చుకున్న విషయాన్ని గమనించాలని హితవు పలికారు. సమావేశంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు చెరుకుమల్లి సురేష్, అశోక్ బాబి తదితరులు పాల్గొన్నారు.


## నియోజకవర్గంలో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాల దందా

-మండుటెండల్లో టీచర్లతో క్యాంపెయినింగ్ అడ్మిషన్ల పేరుతో ఉపాధ్యాయులపై తీవ్ర ఒత్తిడి



**జగ్గయ్యపేట మే 21 (వార్తప్రభ)**ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట నియోజకవర్గంలో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయి. వేసవి తీవ్రత ఎక్కువగా ఉండి, పగటి ఉష్ణోగ్రతలు సుమారు 45 డిగ్రీలకు పెరుగుతున్నప్పటికీ. వివిధ పాఠశాల సంస్థలు తమ పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచుకునే లక్ష్యంతో ఉపాధ్యాయులతో రోడ్ల మీద క్యాంపెయినింగ్ చేయిస్తున్నాయి. ప్రస్తుతం ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 9 గంటల నుంచే భానుడి భగభగలు మొదలవుతుండటంతో రోడ్డు మీద తిరగలేని పరిస్థితి నెలకొంది. ఇలాంటి పరిస్థితుల్లో ఉదయం, సాయంత్రం వేళల్లో ఉపాధ్యాయులను ఇంటింటి ప్రచారానికి పంపడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి,పాఠశాల యాజమాన్యాలు ఇస్తున్న టార్గెట్ల కారణంగా, ప్రైవేట్ ఉపాధ్యాయులు తప్పనిసరి పరిస్థితుల్లో ఎండను సైతం లెక్కచేయకుండా తిరగాల్సి వస్తోంది. మండుటెండలో గంటల తరబడి ప్రచారం చేయడం వల్ల వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందని, తలనొప్పి, డీహైడ్రేషన్ వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని టీచర్లు వాపోతున్నారు. తమ ఉద్యోగం పోతుందన్న భయంతోనే యాజమాన్యాల ఒత్తిడికి తలొగ్గి పనిచేయాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు అప్రమత్తం కావాలని ప్రజలు కోరుతున్నారు. ఉపాధ్యాయుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని క్యాంపెయినింగ్ పేరిట వారిని ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై విద్యాశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## మహానాడు నిర్వహణపై మండల పార్టీ అధ్యక్షులు క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే



**జగ్గయ్యపేట మే 21 (వార్తప్రభ)** పట్టణంలోని కృష్ణ ఫార్మర్స్ అసోసియేషన్ సొసైటీ భవనం మీటింగ్ హాల్ లో ఈ నెల 27,28 వ తేదీన నిర్వహించనున్న మహానాడు కార్యక్రమంపై ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మండల పార్టీ అధ్యక్షులు మరియు క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న పసుపు పండగను ప్రతి గ్రామంలో పండుగ వాతావరణంలో విజయవంతంగా నిర్వహించే విధానంపై సెంట్రల్ పార్టీ కార్యాలయం నుంచి వచ్చిన మార్గదర్శకాలను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య వివరించారు.అదేవిధంగా ప్రతి క్లస్టర్‌కు సంబంధించిన నాయకులతో ప్రత్యేకంగా చర్చించి, మండల పార్టీ అధ్యక్షులతో సమన్వయం చేసుకుని మహానాడు కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేలా కార్యాచరణ రూపొందించారు. మహానాడు కార్యక్రమాలు క్లస్టర్ వారీగా నిర్వహించబడతాయని, ప్రతి నాయకుడు మరియు కార్యకర్త తమ తమ క్లస్టర్‌లో తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. అలాగే మహానాడు చివరి రోజు నియోజకవర్గ వ్యాప్తంగా ఒకేచోట భారీ స్థాయిలో కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, వడ్లమూడి రాంబాబు, చింతల సీతారామయ్య మరియు క్లస్టర్ సభ్యులు పాల్గొన్నారు.

## పెదకళ్ళేపల్లి శివాలయంకు 40 కుర్చీలు బహూకరించిన ద్రోణాదుల సత్యన్నారాయణ



హనుమాన్ జంక్షన్,మే 21 (వార్తాప్రభ) : పెదకళ్ళేపల్లి శ్రీ ముక్తికాంతా సమేత శ్రీ ముక్తేశ్వరస్వామి వారి ఆలయంకు హనుమాన్ జంక్షన్ వాస్తవ్యులు ద్రోణాదుల సత్యనారాయణ 40 కుర్చీలు బహుకరించారు. అలాగే ఆలయంలో అన్నదాన కార్యక్రమం కోసం 100 స్టీల్ పళ్ళాలు విజయవాడ వాస్తవ్యులు మల్లికార్జునరావు ఆలయ కమిటీ సభ్యులు పుల్లి వీర్రాజులు అందించారు. వారి వారి కుటుంబాలను ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు. అలాగే పెదకళ్ళేపల్లిలో శ్రీ ముక్తికాంతా సమేత శ్రీ ముక్తేశ్వర స్వామి వారికి లక్ష పుష్పార్చన వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమంలో అర్చకులు కుందుర్తి సీతారామయ్య,శ్యాం, మహేష్ లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కొల్లిపర్ల వెంకట రంగారావు, నడీదూరి సత్య వెంకటేశ్వర శర్మ,నక్కా బాబు,పుల్లి కోటేశ్వరరావు, వీర్రాజు, రాఘవులు సాయిబాబా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం అన్నసమారాధన జరిగింది.

## ప్రొఫెసర్ నాగేశ్వర్ అనుచిత వ్యాఖ్యలను ఖండించిన రూరల్ ఎమ్మెల్యే



కాకినాడ రూరల్,మే 21 (వార్తాప్రభ) : ప్రొఫెసర్ నాగేశ్వర్ డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ పై చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నామని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ అన్నారు.ప్రొఫెసర్ నాగేశ్వర్ వాస్తవాలు మాట్లాడాలని ఓ పార్టీ ప్రేరేపిస్తే మాట్లాడడం తగదని హితవు పలికారు.ఈ పాత్రికేయ సమావేశం లో .శిరంగు శ్రీనివాస్, వల్లూరి రాజా,తిరుమాని కుమార స్వామి,తాటికాయల వీరబాబు, కరెడ్ల గోవింద్,బండారు మురళి బోగిరెడ్డి కొండబాబు, మాదారపు తాతాజీ, యాళ్ల సత్యనారాయణ,సోదే మూసలయ్య ,సైనవరాపు శంకర్,నల్లం శ్రీరాములు, సుందర సతీష్ తదితరులు పాల్గొన్నారు

## మే 28న బక్రీద్ సెలవు: ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

ఏలూరు,మే 21 (వార్తాప్రభ) : ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకునే బక్రీద్ పండగ సెలవు దినాన్ని మారుస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ముందుగా ప్రకటించిన మే 27న కాకుండా మే 28వ తేదీన ఈ బక్రీద్ సెలవు దినంగా ఉంటుందని స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ గురువారం ఉత్తర్వు లు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలకు ఈ మార్పు వర్తిస్తుందని జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

## ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా గౌరిపర్తి



పెడన,మే 21 (వార్తాప్రభ) : ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా గౌరిపర్తి వెంకటేశ్వర రాజ్ నియమితుల య్యారు. ఈ కమిటీ కి భరత్ భూషణ్ చైర్మన్ గా నియమితుల య్యారు. పెడన నియోజక వర్గం గూడూరు మండలం గూడూరు గ్రామానికి చెందిన రాజ్ సినీ రంగంతో గత కొన్నేళ్లుగా అవినాభావ సంబంధాలు కలిగి ఉన్నారు. మచిలీపట్నంలోని శ్రీ రామరాజు థియేటర్ బృందావన్ టాకీస్ యజమానిగా కొనసాగుతున్నారు.ఇక రాజకీయంగా చూస్తే ఈయన తల్లి రాజేశ్వరి సర్పంచ్ గా పనిచేసారు.టీడీపీ లో కొన్ని సంవత్సరాలుగా క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. నాలుగు పర్యాయాలు జిల్లా కమిటీ లో పలు బాధ్యతలు నిర్వహించారు.అలాగే రాష్ట్ర లీగల్ సెల్ విభాగంలో కూడా పనిచేసారు.రాజ్ నియామకం పట్ల గూడూరు డీసీ చైర్మన్ పోతన స్వామి నాయుడు హర్షం ప్రకటించారు.

## పి ఎం డి ఎస్ కిట్లు పంపిణీ చేసిన వ్యవసాయ శాఖ ఏడి శశికళ



విస్సన్నపేట,మే 21 (వార్తాప్రభ) : స్థానిక మండలంలోని చంద్రుపట్ల గ్రామంలో పీఎండిఎస్ కిట్లను వ్యవసాయ శాఖ ఎడి శశికళ రైతులకు అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పిడిఎంఎస్ అంటే రుతుపవనాలకు ముందు పొడి విత్తనాలు పొడి నేలలో 20 నుండి 40 రకాల దేశీయ విత్తనాలను కలిపి విత్తుతారని వర్షం పడటంతోనే పొడి విత్తనాలు మొలకెత్తుతాయి అని చెప్పారు నైరుతి రుతుపవనాలు బలహీన పడి సాధారణ వర్షపాతం కన్నా తక్కువ వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉన్నదని ఆగస్టు సెప్టెంబర్ మాసాలలో మరి తక్కువ వర్షపాతం నమోదవుతుందని వాతావరణ శాఖ సూచిస్తున్నందున నీటిని సమర్థవంతంగా ఉపయోగించుకొని రైతులు నారుమడి పద్ధతి బదులుగా విత్తనాలు వెదజల్లే పద్ధతిలో వరి సాగు చేసుకోవాలని మరియు తక్కువ కాలపరిమితి వంగడాలైన ఎం టి యు 1224, ఎం టి యు 1282 మరియు మధ్యస్థ కాలపరిమితి వంగడాలైన బిపిటి 5204, ఎమ్ టి యు 1262, ఎం టి యు 1318 సాగు చేసుకోవాలని ఏడిఏ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రాజ్యలక్ష్మీ, ఏఈఓ ఉషారాణి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది శ్రీనివాస రావు, నాగలక్ష్మి రైతు సేవా కేంద్ర సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# గుడివాడ ఆలయ కిరీటం మాయం వ్యవహారం..

● గురువారం 11 గంటలకల్లా అలంకరించాలని యలవర్తి డెడ్‌లైన్





గుడివాడ,మే 21 (వార్తాప్రభ) : స్థానిక శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో కోటి రూపాయల బంగారు కిరీటం మాయమైన వ్యవహారంపై విచారణ జరుగుతుండగా ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు ఆలయానికి చేరుకున్నారు. దేవస్థాన ట్రస్ట్ బోర్డు చేసిన ఘోర తప్పిదంపై యలవర్తి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు చేసిన తప్పు వల్ల గుడివాడకు చెడ్డపేరు వస్తుందని కమిటీ సభ్యులకు ఫోన్ చేసి చెప్పానని ఆయన తెలిపారు. భక్తుల తరపున గురువారం ఉదయం 11 గంటలకల్లా కిరీటాన్ని స్వామివారికి అలంకరించాలని డెడ్‌లైన్ పెట్టామని స్పష్టం చేశారు. కమిటీ సభ్యులు స్పందించకపోవడంతో కిరీటం అలంకరించే వరకు ఆలయంలోనే భీష్మించి కూర్చుంటానని యలవర్తి తేల్చిచెప్పారు. కిరీటం తాకట్టు పెట్టుకున్న బంగారు వ్యాపారిపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేవుడి విషయంలో జరిగిన అపచారం భక్తులను కలచివేసిందని, ఈ విషయంపై ఉన్నత స్థాయికి వెళ్తానని యలవర్తి హెచ్చరించారు. సాయంత్రం లోపు కిరీటం అలంకరించకుంటే భక్తులతో కలిసి యాక్షన్ ప్లాన్‌లో దిగుతామని, భక్తుల మనోభావాలతో చెలగాటమాడితే సహించేది లేదని స్పష్టం చేశారు.

### గుడివాడ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కోటి విలువైన బంగారు కిరీటం మాయం.. - దేవాదాయ శాఖ ఏసీ విచారణ..

స్థానిక శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో భక్తులు సమర్పించిన కోటి రూపాయల బంగారు కిరీటం మాయమైన వ్యవహారం కలకలం రేపుతోంది. దేవాదాయ శాఖ ఏసీ లలిత హుటాహుటిన ఆలయానికి చేరుకుని విచారణ చేపట్టారు. అర్చకుడి నుంచి వివరాలు సేకరించిన ఏసీ, ట్రస్ట్ కార్యాలయం తాళం వేసి ఉండడంతో రికార్డులు పరిశీలించలేకపోయారు. ట్రస్టులోని 31 మంది సభ్యులు అందుబాటులో లేమని ఫోన్లో చెప్పడంపై ఏసీ లలిత ఆగ్రహం వ్యక్తం చేశారు. దాత కుటుంబ సభ్యులతో మాట్లాడి పూర్తి వివరాలు సేకరించారు. అయితే ఈ ట్రస్ట్ దేవాదాయ శాఖ పరిధిలో లేకపోవడంతో బోర్డుపై నేరుగా చర్యలు తీసుకోలేమని ఏసీ తెలిపారు. మధ్యాహ్నం లోపు నివేదిక ఇవ్వాల్సి ఉండటంతో ఆలయంలోనే వేచి ఉన్నారు. మరోవైపు కిరీటాన్ని 38 లక్షలకు తాకట్టు పెట్టుకున్న వ్యాపారి పరారీలో ఉన్నాడు. తన అకౌంట్లోకే తాకట్టు డబ్బులు పంపిస్తేనే ఊర్లోకి వస్తానని ట్రస్ట్ బోర్డుకు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. కమిటీ సభ్యుల తీరుపై భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# గుడివాడలో డ్రైనేజీ జిడ్డు ప్రమాదం.. రోడ్డుపై ఆయిల్‌తో ద్విచక్ర వాహనదారులకు గండం

● హోటళ్ల వ్యర్థాలపై మున్సిపల్ నిర్లక్ష్యం.. తక్షణ చర్యలు తీసుకోవాలని సీపీఎం డిమాండ్..

గుడివాడ,మే 21 (వార్తాప్రభ) : ఎన్టీఆర్ స్టేడియం నుంచి పాత మున్సిపల్ ఆఫీస్, విజయవాడ రోడ్డును కలిపే కోర్టు రామాలయం రహదారిపై హోటల్ వ్యర్థాలను సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్ సి పి రెడ్డి గురువారం ఉదయం పరిశీలించారు. రోడ్డుపై ఉన్న సమీపంలోని హోటల్ ఆయిల్ వ్యర్థాలను సిఐటియు నాయకులు లేపాని కొండాతో కలిసి ఆర్ సి పి రెడ్డి మీడియాకు చూపించారు. నిత్యం వేలాదిమంది రాకపోకలు సాగించే రహదారిపై డ్రైనేజీ జిడ్డుతో ప్రమాదకరంగా మారిందనీ ఆర్ సి పి రెడ్డి అన్నారు. సమీపంలోని ఓ రెస్టారెంట్ లో వాడేసిన నూనె, వ్యర్థాలను నేరుగా డ్రైనేజీ కాల్వల్లోకి వదిలేస్తుండగా, మున్సిపల్ సిబ్బంది కాల్వలు శుభ్రం చేసి ఆ వ్యర్థాలను రోడ్డుపైనే వేస్తున్నారని,దీంతో రోడ్డంతా ఆయిల్ విస్తరించి జిడ్డుగా మారిందన్నారు. ఈ జిడ్డు కారణంగా ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నాయనీ, ఇటీవల ఒక మహిళ స్కిడ్ అయి జారిపడి ఆసుపత్రి పాలైందన్నారు. నిత్యం ప్రజలు, సైకిళ్లు, వాహనాల రద్దీ ఎక్కువగా ఉండే ఈ మూడు రోడ్ల కూడలి వద్ద వాహనదారులు భయపడుతూ ప్రయాణిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే వచ్చాక డ్రైనేజీ పనులు జరుగుతున్నా, ఇలాంటి సమస్యలపై అధికారులు శ్రద్ధ పెట్టడం లేదని



సీపీఎం నేతలు మండిపడ్డారు. గుడివాడను శుభ్రం చేస్తున్నామని చెబుతున్న అధికారులు, హోటళ్ల నుంచి కాల్వల్లోకి వచ్చే ఆయిల్‌ను అరికట్టడంలో విఫలమయ్యారని విమర్శించారు. రోడ్డును వెంటనే శుభ్రం చేసి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న హోటల్ యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఎం పార్టీ తరపున ఆర్ సి పి రెడ్డి డిమాండ్ చేశారు.

# అధిక ఉష్ణోగ్రతల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

● జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్



కాకినాడ,మే 21 (వార్తాప్రభ) :జిల్లాలో ప్రస్తుతం తీవ్ర ఉష్ణోగ్రతలతో కొనసాగుతున్న వేసవి హీట్ వేవ్ పరిస్థితుల నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ కోరారు. గురువారం ఆయన మండల అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాలో నెలకొంటున్న అధిక ఉష్ణోగ్రతలు, వడగాడుపు వాతావరణ పరిస్థితుల్లో ప్రజల రక్షణ చేపట్టవలసిన చర్యలను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో తాళ్లరేవు, కాజులూరు, కరప, కాకినాడ రూరల్, పెదపూడి మండలాల్లో 43 నుండి 45 డిగ్రీల వరకు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, వాతావరణ శాఖ సూచన ప్రకారం ఈ పరిస్థితి మరో వారం రోజులపాటు కొనసాగే అవకాశం ఉందని తెలియజేశారు. ఈ విపరీత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఉదయం 10 గంటలకు ముందు సాయంత్రం 4 గంటల తర్వాత మాత్రమే నిర్వహించాలని పని ప్రదేశంలో శ్రామికులు సేద తీరేందుకు టెంట్లు, త్రాగునీరు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజలెవరూ ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు, అనారోగ్యాలతో బాధపడేవారు తప్పనిసరైతే తప్పా ఎండవేళ ఆరు బయట సంచరించవద్దని సూచించాలని, అధిక ఉష్ణోగ్రతలు, వడగాడ్పుల నుండి రక్షణకు చేపట్టవలసిన జాగ్రత్తలను అందరికీ వివరించాలని ఆదేశించారు. అన్ని ఆరోగ్య కేంద్రాల్లోను, ఏఎన్ఎంల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని, ఎవరైనా వడదెబ్బకు గురైతే తక్షణ వైద్య సహాయం అందించేందుకు వైద్యులు, ఆరోగ్య సిబ్బంది సదా అందుబాటులో ఉండాలని ఆదేశించారు. బస్ స్టాండులలోను గ్రామాలు వార్డుల ముఖ్య కూడళ్లలో వితరణ శీల దాతలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. బస్ స్టాపుల వద్ద ప్రజలకు నీడ కల్పించే ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఏ ఆవాసంలోనూ ప్రజలకు త్రాగునీటి సరఫరా ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని అవసరమైతే వాహనాల ద్వారా సరఫరా చేయాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. అలాగే పశువులకు త్రాగు నీటి ఎద్దడి లేకుండా నీటి తొట్టెలు ఎప్పటిప్పుడు నింపాలని తెలిపారు. వర్షాలు మొదలై వాతావరణం చల్లబడే వరకూ అధికారులందరూ సమన్వయంతో రక్షణ, సహాయ చర్యలను చేపట్టి వేసవి అధిక ఉష్ణోగ్రతలు, వడగాడ్పుల వల్ల జిల్లాలో ఎటువంటి ప్రాణ నష్టం జరుగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ కోరారు.

## జనసేన పార్టీపై ప్రొఫెసర్ నాగేశ్వర్ రావు వ్యాఖ్యలు అవాస్తవం..వెంటనే ఉపసంహరించుకోవాలి

- జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్



గుడివాడ,మే 21 (వార్తాప్రభ) : రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమమే డిప్యూటీ సీఎం మా నాయకుడు పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని జనసేన పార్టీ లక్ష్యమని గుడివాడ జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ అన్నారు. జనసేన పార్టీపై ప్రొఫెసర్ నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ సత్యనారాయణపురం లోని పార్టీ కార్యాలయంలో శ్రీకాంత్ మీడియాతో మాట్లాడారు. జనసేన పార్టీ ఎప్పుడూ ప్రజల సంక్షేమం గురించే ఆలోచిస్తుందని, ఇతర పార్టీలు, వ్యక్తుల గురించి మాట్లాడే అవసరం జనసైనికులకు లేదని శ్రీకాంత్ అన్నారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ రావు చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని, వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. జనసేన పార్టీ రాష్ట్ర, దేశ సంక్షేమం కోసం పుట్టిన పార్టీ అని పేర్కొన్నారు. నాగేశ్వర్ రావు మాటలు వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి స్క్రిప్ట్ ప్రకారమే ఉన్నాయని ఆరోపించారు. మేధావి అని చెప్పుకునే నాగేశ్వర్ రావు జనసేన పార్టీకి బహిరంగ క్షమాపణ చెప్పాలని బూరగడ్డ శ్రీకాంత్ డిమాండ్ చేశారు.

## ఏ.ఎన్.ఆర్ కళాశాల రసాయన శాస్త్ర విభాగాధిపతి సుభాషిణికి డాక్టరేట్ ప్రధానం..



గుడివాడ,మే 21 (వార్తాప్రభ) : ఎ.ఎన్.ఆర్. కళాశాల పోస్ట్ గ్రాడ్యుయేట్ రసాయన శాస్త్ర విభాగాధిపతి కంతేటి సుభాషిణి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ ఆర్. రమేష్ రాజు పర్యవేక్షణలో "కంప్రెహెన్సివ్ డెవలప్మెంట్ అండ్ వాలిడేషన్ ఆఫ్ ఎల్ సీ అండ్ ఎల్ సీ-ఎం ఎస్ మెథడ్స్ ఫర్ సెలెక్టెడ్ డ్రగ్స్ విత్ ఎంఫసిస్ ఆన్ స్టెబిలిటి అండ్ ఇంప్యూరిటీ ప్రొఫైలింగ్" అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పిహెచ్.డి) డిగ్రీని నాగార్జున విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రకటించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.పి.జె.ఎస్. కుమార్ తెలియచేసారు. ఈ సందర్భంగా కె.సుభాషిణికి కు కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ కె .ఎస్. అప్పారావు, ప్రెసిడెంట్ ఎల్. ఆర్. కె ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్.పద్మజ, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## బాధిత కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయం



గుడివాడ,మే 21 (వార్తాప్రభ) : నందివాడ మం॥ ఇలపర్రు పంచాయతీ, లక్ష్మీనరసింహాపురం గ్రామానికి చెందిన కూన వెంకటేశ్వరరావు నివాసముంటున్న దంపతుల గృహము బుధవారం ఉదయం షార్ట్ సర్క్యూట్ ప్రమాదంలో ఇల్లు పూర్తిగా కాలిపోయింది. కట్టుబట్టల తప్ప చీపురుపుల్ల కూడా మిగలలేదు. దంపతులు ఇరువురు పగలనకా, రేయనక కష్టపడి దాచుకున్న నగదు, బంగారం, వెండి అగ్నికి ఆహుతయ్యాయి. విషయం తెలుసుకున్న కృష్ణాజిల్లా కళింగ సాధికార కమిటీ అధ్యక్షులు సింగవరపు ప్రభాకర్ రావు, ఆ బాధిత కుటుంబీకులను కలిసి తన వంతు సాయంగా పదివేల రూపాయలు ఆ కుటుంబానికి అందజేశారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఈ ప్రమాద విషయాన్ని వారి దృష్టిలో పెట్టుకుని ఆ బాధిత కుటుంబానికి ప్రభుత్వం ద్వారా తగిన సాయం చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఉత్సాహంగా వేసవి విజ్ఞాన శిబిరాలు



గుడివాడ,మే 21 (వార్తాప్రభ) : స్థానిక రాజేంద్రనగర్ శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరానికి విద్యార్థుల నుంచి మంచి స్పందన లభిస్తుంది. గ్రంథాలయ అధికారిణి పి. శాంతి ఆధ్వర్యంలో చిన్నారులు కథలు చదివి ఆటలు ఆడారు. అలాగే ఇతర వివిధ పోటీలు నిర్వహించినట్లు శాంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, పాఠకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## గుడివాడలో స్కాన్ సెంటర్లపై జిల్లా అధికారుల ఆకస్మిక తనిఖీలు

● లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవు : సర్వైలెన్స్ ఆఫీసర్ డాక్టర్ సాయికిరణ్



గుడివాడ,మే 21 (వార్తాప్రభ) : పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రులు, డయాగ్నోస్టిక్ సెంటర్లలో జిల్లా సర్వైలెన్స్ అధికారి డా. ఎ. సాయికిరణ్ గురువారం ఆకస్మిక తనిఖీలు చేశారు. తహసీల్దార్ కిరణ్ కుమార్, వైద్యాధికారులతో కలిసి స్కానింగ్ సెంటర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా డా. సాయికిరణ్ మాట్లాడుతూ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని, చేసినా, చెప్పినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. స్కానింగ్ సమయంలో లింగ నిర్ధారణ చేయలేదని గర్భిణులతో రిజిస్టర్‌లో విధిగా సంతకం చేయించుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులు ఫారం-ఎఫ్ తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలన్నారు. తహసీల్దార్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో ప్రసవ వివరాలు పంపడంలో నిర్లక్ష్యం జరుగుతోందని, ప్రసవం జరిగిన వెంటనే వివరాలు రిజిస్టర్ చేసి పంపాలని సూచించారు. ఈ తనిఖీలలో పి.పి యూనిట్ డీడీవో డా. డి. శ్వేత, జనరల్ వైద్య నిపుణులు డా. కె. సాగర్, ఏరియా ఆసుపత్రి రేడియాలజిస్టు డా. టి. భరత్ కుమార్, యూపీహెచ్‌సీవో వి.రామారావు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలు ఎండలకు దొరకవద్దు....



గుడ్లవల్లేరు,మే 21 (వార్తాప్రభ) : మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథక పనుల్లో పాల్గొనే కూలీలు ఎండ వేడిమికి దొరకకుండా ఉదయానే తమకు అప్పగించిన పనులను పూర్తి చేసుకోవాలని ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ సూచించారు. మండలంలోని వెణుతురుమిల్లి గ్రామంలో గురువారం ఉపాధి పనులను పరిశీలించిన ఆయన కూలీలతో మాట్లాడారు. అనంతరం ఇంటింటికీ చెత్త సేకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రం షెడ్లను ఆయన పరిశీలించారు. జనగణన కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆయన ఓ హెచ్ ఎస్ ర్ ట్యాంకులను పరిశీలించారు. తాగునీటిని పరిశీలించిన ఆయన క్లోరినేషన్ వాడే విధానాన్ని వివరించారు. గ్రామ పంచాయితి కార్యదర్శి లోహిత, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ నాగేశ్వర్‌పై ఏపీలో కేసు నమోదు

విజయవాడ, మే 21 (వార్తాప్రభ) : ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు ప్రొఫెసర్ కె. నాగేశ్వర్‌పై కేసు నమోదైంది. ఓ టెలివిజన్ ఛానల్ చర్చా కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ జనసేన కార్యకర్తలు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కాకినాడ జిల్లా ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్‌లో ఆయనపై, సంబంధిత టీవీ ఛానెల్‌పై కేసు నమోదు చేశారు. జనసేన కార్యకర్తలు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం, ఇటీవల జరిగిన ఓ టీవీ డిబేట్‌లో నాగేశ్వర్ మాట్లాడుతూ.. గతంలో పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్ ఢిల్లీలో అమిత్ షాను కలిసి వైఎస్ జగన్‌ను అరెస్టు చేయాలని కోరారని పేర్కొన్నారు. దీనికి అమిత్ షా స్పందిస్తూ, "రాజకీయాల్లో ఇన్‌స్టంట్ ఫ్రెండ్, లాంగ్ టర్మ్ ఫ్రెండ్ ఉంటారు. చంద్రబాబు ఇన్‌స్టంట్ ఫ్రెండ్ (తాత్కాలిక స్నేహితుడు), జగన్ లాంగ్ టర్మ్ ఫ్రెండ్ (చిరకాల మిత్రుడు). మనకు 25 మంది ఎంపీలతో జగన్ సహకరిస్తున్నారు కదా, మీరు కూడా వైఖరి మార్చుకోండి" అని వారికి సలహా ఇచ్చినట్లు నాగేశ్వర్ వ్యాఖ్యానించారు.

# దళిత ద్రోహి జగన్..

- జగన్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలి..
- జగన్ దళితులను ఓటు బ్యాంకుగానే చూశారు.
- దళిత రైతులకు బేడిలు వేయించిన జగన్...
- టిడిపి రాష్ట్ర కార్యా నిర్వాహక కార్యదర్శి పాతర్ల రమేష్



**అమరావతి,మే 21 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో వైసిపి ఐదేళ్ల పాలనలో దళితులకు జగన్ నరకం చూపించారని. దళితులను వేధించి హింసించిన దళిత ద్రోహి జగన్ అని. జగన్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పాతర్ల రమేష్ డిమాండ్ చేశారు. అమరావతిలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా జగన్ హయంలో దళితులపై దాడులు విపరీతంగా జరిగాయని ఆయన విమర్శించారు. కాకినాడలో మైనింగ్ దొంగ ఎమ్మెల్సీ అనంతబాబు దళిత యువకుడు డ్రైవర్ సుబ్రహ్మణ్యం అతి కిరాతంగా హత్య చేసి మృతదేహాన్ని డెలివరీ చేశారని. సుబ్రమణ్యం హత్యతో అనంత బాబు భార్య పాత్ర ఉందని ఆయన విమర్శించారు. మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్ ను వేధించి హింసించి దాడి చేసి పిచ్చివాడిని ముద్ర వేసి చనిపోయేలా చేశారని ఆయన విమర్శించారు. పులివెందులలో దళిత మహిళా నాగమ్మ పై హత్యాచారం చేసి హత్య చేశారని ఆయన విమర్శించారు. మద్యం ధరలను ప్రశ్నించినందుకు ఓం ప్రకాష్ అనే యువకుడున్ని ఆత్మహత్య గా చిత్రీకరించారని ఆయన విమర్శించారు. మంగళగిరి మండలం కృష్ణాయ పాలెంకు చెందిన 9మంది దళిత రైతులను అన్యాయంగా దళిత రైతులకు చేతులకు బేడీలు వేసి గుంటూరు జైలుకు పంపారని ఆయన మండిపడ్డారు. జగన్ దళితులను ఓటు బ్యాంకు గానే చూశారని ఆయన విమర్శించారు రాష్ట్రంలో గత ఐదేళ్లలో దళితులు బిక్కుబిక్కుమంటూ బ్రతికారని, నాడు దళితులపై దాడులు దౌర్జన్యాలు అఘాయిత్యాలు నిత్యకృత్యమయ్యేయాని దళిత డ్రైవర్ సుబ్రమణ్యం నుంచి డాక్టర్ సుధాకర్ వరకు ఎంతో మంది దళితులను వైసిపి బలి తీసుకుందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో జగన్ హయాంలో ఐదేళ్లలో 32 మంది దళితులను అతి దారుణంగా చంపేశారని, వందలాదిమంది దళితులపై దాడులు శిరోమండలాలు దౌర్జన్యాలు జరిగాయని విమర్శించారు. జగన్ పాలనలో ఏపీలో వైసీపీ అధికారంలోకి వచ్చాక దళితులపై దా విపరీతంగా పెరిగాయాని, ఎస్సీ ఎస్టీలకు చెందిన సంక్షేమ పథకాలను జగన్ రద్దు చేశారని. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్లలో దళిత యువకుడుపై అమనవీయ ఘటన జరిగిన బాధ్యులైన వారిపై చర్యలు తీసుకో లేదని ఆయన విమర్శించారు. కంచకచర్లలో కాంద్ర శ్యామ్ కుమార్ పై, రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఆరుగురు వ్యక్తులు వేసిన దుష్టకం పట్ల ఆనాడు వైసివి దళిత మంత్రులు ఎమ్మెల్యేలు నోరు తెరవలేదని ఆయన విమర్శించారు. నేడు రాష్ట్రం లో కూటమి పాలనలో దళితులు స్వేచ్ఛగా ఆనందంగా బ్రతుకుతున్నారని. దళితులకు గౌరవం ఇస్తూ,వారి జీవన ప్రమాణాలు పెంచేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు కృషి చేస్తున్నారని పాతర్లరమేష్ కొని యాడారు.

# మండే ఎండల్లో చల్లని మనసు..

- ఎక్కడికక్కడ చలివేంద్రాలు, నీటి తొట్టెల ఏర్పాటు
- మనిషికే కాదు... మూగజీవాల దాహార్తినీ తీర్చుతున్న అధికార యంత్రాంగం
- ఓ చిన్న నీటి పాత్ర.. ఎన్నో ప్రాణాలకు జీవధార: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**విజయవాడ,మే 21 (వార్తాప్రభ) :** మండు వేసవిలో ప్రజలు, పక్షులు, పశువులు దాహంతో ఇబ్బందులు పడకుండా జిల్లా యంత్రాంగం మానవత్వంతో ముందుకు సాగుతోంది. జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ ఆదేశాల మేరకు అన్ని శాఖల అధికారులు తమ కార్యాలయాల్లో సందర్శకులు, పక్ష్యాదుల కోసం ప్రత్యేక తాగునీటి ఏర్పాట్లు చేశారు. గ్రామాల్లో పశువుల తొట్టెలను ఏర్పాటు చేశారు. ఎక్కడికక్కడ చలివేంద్రాలు ఏర్పాటు చేసి.. నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాల్లో ఏర్పాటు చేసిన నీటి పాత్రల వద్ద వివిధ రకాల పక్షులు నీరు తాగుతున్న దృశ్యాలు ప్రతి ఒక్కరి మనసును హత్తుకుంటున్నాయి. మండుతున్న ఎండల్లో జీవరాశుల దాహార్తిని తీర్చేందుకు అధికారులు చూపుతున్న చొరవ మానవత్వం, బాధ్యతాభావం హృదయాలను హత్తుకుంటున్నాయని, పర్యావరణ పరిరక్షణ పట్ల మన నిబద్ధతను ప్రతిబింబిస్తున్నాయంటూ కలెక్టర్ లక్ష్మీశ అభినందనలు పేర్కొన్నారు. ఒక చిన్న నీటి పాత్ర ఎన్నో ప్రాణాలను కాపాడగలదని.. ప్రతి ఇల్లు, కార్యాలయం, విద్యాసంస్థ, కాలనీలో పశుపక్ష్యాదులు, మూగజీవుల కోసం నీటి పాత్రలను ఏర్పాటు చేసి ఈ మంచి కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని.. దయను ఒక సామాజిక ఉద్యమంగా మార్చుకుందామని, మానవత్వపు దారిలో సుస్థిర అభివృద్ధి దిశగా పయనిద్దామని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు.

# మే 22న రెడ్డిగూడెంలో ప్రత్యేక గ్రీవెన్స్

- స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, మే 21 (వార్తాప్రభ) :** ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువగా పరిపాలన అందించాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి మార్గదర్శకాలకు అనుగుణంగా నియోజకవర్గ స్థాయిలోనూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) నిర్వహించడం జరుగుతోందని.. ఈ నెల 22వ తేదీ శుక్రవారం రెడ్డిగూడెం మండలం, రెడ్డిగూడెంలోని కొత్త రెడ్డిగూడెంలో ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి విజయ డెయిరీ కృష్ణా మిల్క్ యూనియన్ హాల్ లో కార్యక్రమం జరుగుతుందని, స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌తో పాటు వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు కూడా పాల్గొంటారని తెలిపారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పరిపాలన అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి వినతిని పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.

# సంఘ విద్రోహశక్తులను కఠినంగా శిక్షించాలి

**దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు**





**విజయవాడ,మే 21 (వార్తాప్రభ) :** క్రైస్తవమంటే కులం మతం కాదు అని మతం పేరుతో జరిగే హింస రాజ్యాంగ విరుద్ధమని దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలాప్రసాద్ అన్నారు. యునైటెడ్ క్రిస్టియన్ ప్రొటెక్షన్ ఇండియా కౌన్సిల్ రౌండ్ టేబుల్ సమావేశం స్థానిక తాడేపల్లిలోని ఓ హోటల్లో గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో క్రైస్తవులపై జరుగుతున్న దాడుల గురించి చర్చించారు. ఈ సందర్భంగా దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలాప్రసాద్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ఆర్టికల్ 25 ప్రకారం ప్రతి పౌరుడికి మత స్వేచ్ఛ ఉందన్నారు. కొందరు మత ఉన్మాదులు దేశాన్ని అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్టాన్ని నాశనం చేస్తున్నారని పేర్కొన్నారు. మతోన్మాదులకు దేవుడంటే భయం లేదు మనుషులంటే అసలు లెక్కేలేదు అని వ్యాఖ్యానించారు. మతం పేరుతో జరిగే కొన్ని అంశాలు ఇరువర్గాల మధ్య ఘర్షణకు దారితీస్తుంది కనుక పోలీసులు అటువంటి సంఘ విద్రోహశక్తులను గుర్తించి వారిని చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. స్వతంత్ర భారతదేశంలో స్వేచ్ఛగా జీవించే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని.. కానీ ఎదుటి వ్యక్తిని ఇబ్బంది చేస్తూ వారి హక్కులను హరిస్తూ వారిని ఇబ్బందులు గురి చేస్తూ ఉంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరిస్తుంచారు. మత ఘర్షణ జరిగే స్థితికి ఆంధ్రప్రదేశను తీసుకురాకుండా అల్లరి మూకలను ఆదిలోనే కూకటి వేళ్లతో సహా పెరికివేసి తగిన బుద్ధి చెప్పాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ దేవా దండల, కె.టి. ప్రభాకర్, బిషప్ రక్షణ ఆనందం, చిలువూరు రమేష్, విజయ్ పాల్, కాలేబు, కాకమాను రాజశేఖర్, డాక్టర్ లంకా కరుణాకర్, హైకోర్టు అడ్వకేట్ పాస్టర్ కృపరాజు, దేవరాజు, . డేవిడ్ రాజు, కృష్ణప్రసాద్, వెంకట ప్రతాప్, గంజి ఉదయ్ కిరణ్, చంటిబాబు, గొర్రె బాలయ్య, దయామని, ఒగ్గు గవాస్కర్, పాల్ ఆదాం కుమార్, శ్యామెల్ పాల్, విజయవాడ పాస్టర్స్ మరియు బిషప్స్, కౌన్సిల్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీసిటీని సందర్శించిన మహారాష్ట్ర విద్యార్థులు

- 'ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్' చొరవతో పారిశ్రామిక అభివృద్ధిపై అవగాహన








**తిరుపతి,మే 21 (వార్తాప్రభ) :** కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ చొరవతో 'ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్' యువసంఘం కార్యక్రమంలో భాగంగా మహారాష్ట్రకు చెందిన వివిధ విద్యాసంస్థల నుంచి 50 మంది విద్యార్థులు, అధ్యాపకులు గురువారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ వేగవంతమైన పారిశ్రామిక అభివృద్ధి, ఆర్థిక వ్యవస్థపై ప్రత్యక్ష అవగాహన కల్పించడం లక్ష్యంగా మహారాష్ట్రలోని 29 జిల్లాల నుంచి పర్యటనకు విచ్చేసిన విద్యార్థులకు శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) రమేష్ కుమార్ సాదర స్వాగతం పలికి, శ్రీసిటీ పారిశ్రామిక ప్రగతి, ప్రత్యేకతలను వివరించారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి చర్చల్లో పాల్గొన్న శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, దేశ సమైక్యతను చాటిచెబుతూ దేశంలోని విభిన్న ప్రాంతాలు, సంస్కృతులు, సాంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేసే ఈ మంచి కార్యక్రమానికి శ్రీసిటీని ఎంపిక చేయడం తాము గౌరవప్రదంగా భావిస్తున్నాం అన్నారు. వెనుకబడిన ప్రాంతం నుంచి అద్భుత ఆర్థిక కేంద్రంగా శ్రీసిటీ పరిణామం చెందిన తీరును వివరిస్తూ, ప్రస్తుతం 31 దేశాలకు చెందిన 250కిపైగా సంస్థలకు నిలయంగా ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, ఇంజినీరింగ్, లాజిస్టిక్స్ వంటి రంగాల్లో విశేష అభివృద్ధి సాధించిందని తెలిపారు. పలు ఏసీ కంపెనీల ఏర్పాటుతో ఇండియా 'కూల్ క్యాపిటల్' గా మారిందన్నారు. 80 వేల కోట్ల పెట్టుబడులు, 60 వేల కోట్లకు పైగా ఎగుమతుల సామర్థ్యంతో "మేక్ ఇన్ ఇండియా ఫర్ ది వరల్డ్" లక్ష్యానికి అనుగుణంగా ఉత్పత్తులను తయారు చేస్తూ 75 వేల మందికి పైగా ఉపాధి కల్పిస్తున్నాయని, అందులో దాదాపు సగం మంది మహిళలేనని తెలిపారు. 'యువసంఘం' కార్యక్రమంపై స్పందిస్తూ యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనపై శ్రీసిటీ ప్రత్యేక దృష్టి సారిస్తోందని పేర్కొన్నారు. ముఖాముఖిలో ఎంతో ఆసక్తితో శ్రీసిటీ సామాజిక వసతులు, పారిశ్రామిక అనుకూల వాతావరణం, సుస్థిరత, ఉపాధి అవకాశాలు తదితర పలు అంశాలను తెలుసుకున్న విద్యార్థులు, అనంతరం శ్రీసిటీ పరిసరాలను తిలకించారు. ప్రపంచ శ్రేణి సదుపాయాలు, పేరుగాంచిన పరిశ్రమలు, చక్కని వాతావరణం తమనెంతగానో ఆకట్టుకుందని ఈ సందర్భంగా విద్యార్థులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తమ అధ్యయనానికి, భవిష్యత్ ప్రణాళికలకు ఈ పర్యటన ఎంతో ఉపయోగకరమన్న వారు, తమకు ఆతిథ్యమిచ్చిన శ్రీసిటీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కాగా, "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" అనేది భారత ప్రభుత్వంచే ప్రారంభించబడిన వినూత్న పథకం. దేశంలోని వివిధ ప్రాంతాలలో ఉన్న సాంస్కృతిక సంబంధాల ద్వారా ఐక్యతను పెంపొందించడం, వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల మధ్య సంబంధాలను మెరుగుపరచడం ఈ పథకం లక్ష్యం. ఆంధ్రప్రదేశ్ నుంచి తిరుపతి ఐఐటీ ని ఈ కార్యక్రమానికి నోడెల్ ఇన్స్టిట్యూట్ గా గుర్తించారు.

# ఏ.పీ.ఎఫ్.డి. సి. చైర్మన్ గా భరత్ భూషణ్

- వైస్ చైర్మన్ గా మెహర్ రమేష్
- మరో 14 మందిని డైరెక్టర్లుగా నియమిస్తూ ఉత్తర్వులు



**అమరావతి,మే 21 (వార్తాప్రభ) :** ఎట్టకేలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఫిల్మ్ టివి థియేటర్ అభివృద్ధి సంస్థ (ఎఫ్.డి. సి.) చైర్మన్, డైరెక్టర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. చైర్మన్ గా నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ పి.భరత్ భూషణ్ పేరుకే మొగ్గు చూపించింది. వైస్ చైర్మన్ గా దర్శకుడు మెహర్ రమేష్ ను ఎంపిక చేసింది. 14 మంది డైరెక్టర్లను నియమించింది. సినీ రచయిత, తెనాలి కళల కాణాచి పరిషత్ నిర్వాహకులు బుర్రా సాయి మాధవ్, చిలకలూరిపేటకు చెందిన రిటైర్డ్ అధ్యాపకులు, రచయిత డా. కందిమళ్ల సాంబశివరావులను డైరెక్టర్లుగా నియమించారు. అలాగే హీరో సుమన్ తల్వార్, హీరో శివాజీ, నిర్మాతలు చదలవాడ శ్రీనివాసరావు, కూచిభోట్ల వివేకానంద, నటి ఝాన్సీ, సీనియర్ జర్నలిస్ట్ కె.ఉమా మహేశ్వరరావు, దర్శకుడు వి. సముద్ర, మీర్ ఎస్., ఎ.సత్యనారాయణ, ఎస్.వెంకట కృష్ణారెడ్డి, జి.రాజ్ వెంకటేశ్వర యాదవ్, డి. సత్యనారాయణ లను డైరెక్టర్లుగా నియమించారు. ఇక టివి, సినిమా నంది అవార్డులు, నంది నాటకోత్సవాలు ఈ కమిటీ ఆధ్వర్యంలో జరగనున్నాయి. అలాగే ఆంధ్రప్రదేశ్ లో సినిమా, టివి షూటింగులు జరిగేందుకు, సినీ, టివి, రంగస్థల కళాకారుల అభివృద్ధికి ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చిత్తశుద్ధితో కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

# గ్రామాల అభివృద్ధికి చర్యలు



**కోటనందూరు/రౌతులపూడి ,మే 21 (వార్తాప్రభ) :** కోటనందూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండల పరిషత్ అధ్యక్ష్యులు లగుడు శ్రీనివాస్ అధ్యక్షతన మండల పరిషత్ సర్వ సభ్య సాదాసీదాగా జరిగినది. ఈ సమావేశం నందు ఎంపీటీసీ సభ్యులు, మండల స్థాయి అధికారులు,గ్రామ పంచాయితీ కార్యదర్శులు,గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు. ముందుగా మండల వ్యవసాయ అధికారి వేసవి కాలములో వేయు పంటలు,వాటి సాగు గూర్చి ప్రజా ప్రతి నిధులు అడిగిన ప్రశ్నలకు సమస్యలకు వివరణ ఇచ్చి యున్నారు. అంగన్వాడీ సెంటర్లలలో 0 .నుండి 05 వయసు గల పిల్లలకు, గర్భిణి స్త్రీలకు అందించు అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించు పౌష్టిక ఆహారం గూర్చి వివరించారు. 2026-27 సంవత్సరానికి గాను ఇంటి పన్నులు, వాణిజ్య సముదాయిల పనులు మే -2026 31 నాటికి చెల్లించి నచో 05% పన్ను రాయితీ లభించునని వేసవి కాలం దృష్ట్యా త్రాగు నీటి సౌకర్యానికి ఏవిధమైన ఆటంకం కలుగకుండా చూడాలని పశువులకు ఏర్పాటు చేసిన కొట్టాలలో ఎప్పటి కప్పుడు నీరు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతి గ్రామాల్లోను పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డిప్యూటి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్.జయరాం వివరించారు. అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు హాజరై వారి వారి శాఖల ప్రగతి గూర్చి వివరించారు. జన గణన 2027 సర్వే కు ప్రజా ప్రతినిధులు సర్వే నిర్వహించు సిబ్బందికి సహరించాలని ప్రజలకు మీ వంతుగా చైతన్య వంతులు చెయ్యాలని, ఏమైనా ప్రజా సమస్యలు ఉంటె కాకినాడ జిల్లా కలక్టరు కార్యాలయంలో 22మే (శుక్రవారం), మే29, జూన్ 05.తేదీ లలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక మండల ప్రజా పరిషత్, తుని యందు ఉదయం గం.10.00 నుండి మధ్యాహ్నం గం.1.00 లకు వరకు దరఖాస్తులు స్వీకరిస్తారని తెలియ జేస్తూ సమావేశం సానుకులంగా జరిగినందుకు ప్రజా ప్రతినిధులకు,మండల స్థాయి అధికార్లుకు, గ్రామ పంచాయితీ కార్యదర్శులుకు,గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారులుకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.వెంకట నారాయణ ధన్యవాదాలు తెలియజేసారు.

# జానపద కళలు తెలుగు జాతి వారసత్వ సంపద

- ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, చైర్మన్లు కొనకళ్ళ నారాయణ, గుమ్మడి గోపాలకృష్ణ.
- మండలి వెంకట కృష్ణారావు శత జయంతి సందర్భంగా సజ్జా రామకోటయ్య- సజ్జా రాజేష్ మెమోరియల్ క్రికెట్, షటిల్ విజేతలకు బహుమతి ప్రదానం, సాంస్కృతిక ప్రదర్శనల బృందాలకు సత్కారం



**చల్లపల్లి: అవనిగడ్డ,మే 21 (వార్తాప్రభ) :** తెలుగు జాతి వారసత్వ సంపదగా నిలిచే జానపద కళారూపాలను పరిరక్షించి భావితరాలకు అందించాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. చల్లపల్లిలోని ప్రభుత్వ కార్యాలయాల వెనుక స్థలంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ గాంధీ స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు చిరంజీవి వేడుకలు పురస్కరించుకుని స్వర్గీయ సజ్జా రామకోటయ్య - సజ్జా రాజేష్ మెమోరియల్ ఆధ్వర్యంలో గ్రామ ప్రముఖులు సజ్జా చలపతిరావు పర్యవేక్షణలో ఈ నెల పదో తేదీ నుంచి పది రోజులపాటు క్రికెట్ టోర్నమెంట్, షటిల్ టోర్నమెంట్ ఉత్సాహ భరితమైన వాతావరణంలో జరిగాయి. బుధవారం రాత్రి క్రికెట్, షటిల్ విజేతలకు బహుమతి ప్రదానోత్సవం జరిగింది. ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, ఏపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ విచ్చేసి క్రికెట్ ప్రథమ బహుమతి విజేత జట్టు సజ్జా యూత్ జట్టుకు టీడీపీ నేత గుత్తికొండ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తికొండ కళ్యాణ్ రూ.50వేలు, ద్వితీయ బహుమతి విజేత అవనిగడ్డ సబ్ డివిజన్ పోలీస్ జట్టు పోలీస్ జట్టు కెప్టెన్ కే.ఈశ్వరరావుకు రావెళ్ల ఫౌండేషన్ ప్రెసిడెంట్, టీడీపీ నేత రావెళ్ల ఉదయ్ కుమార్ రూ.30వేలు, తృతీయ బహుమతి విజేతకు రూ.20వేలు అందచేశారు. షటిల్ టోర్నమెంట్ విజేత జట్టుకు రూ.15వేలు, ద్వితీయ బహుమతి విజేత జట్టుకు రూ.10వేలు, తృతీయ బహుమతి విజేత జట్టుకు రూ.5వేలు చొప్పున నగదు విజేతలను అతిధులు సత్కరించి నగదు బహుమతులు ట్రోఫీలు అందచేశారు. ఉత్తమ క్రీడాకారులకు సైతం దాతలు ప్రోత్సాహక నగదు బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ మరుగున పడుతున్న డప్పు, కోలాట కళలను ప్రదర్శనలను ప్రతి ఏటా నిర్వహిస్తూ కళాకారులను ప్రోత్సహిస్తున్న సజ్జా చలపతిరావును అభినందించారు. అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చిన ఈ ప్రాంత కళాకారులను, క్రికెట్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న క్రీడాకారులను అభినందించారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ మాట్లాడుతూ మండలి వెంకట కృష్ణారావు నేటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిఉన్నారన్నారు. కళలను ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, చలపతిరావు సేవలు కళాకారులకు వరంగా నిలుస్తున్నాయన్నారు. ఏపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ ఏ స్థాయిలో ఉన్నా నిరాడంబర జీవితంతో రాజకీయ రంగంలో విలువలను భావితరాలకు అందించిన స్ఫూర్తి ప్రదాత మండలి వెంకట కృష్ణారావు అని తెలిపారు. దివిసీమ ఉప్పెనలో ప్రపంచమే విస్తుపోయే స్థాయిలో కృష్ణారావు సేవ చేశారని స్మరించుకున్నారు. జానపద కళలు కోలాటం, డప్పు కళలను ఆదరిస్తున్న ప్రేక్షకులు, ప్రోత్సహిస్తున్న నిర్వాహకులు ప్రతి ఒక్కరూ అభినందనీయులు అన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188